

అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



శనివారం 12 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 119 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యం

❖ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు సిద్ధం ❖ ప్రభుత్వ భూముల్లో నివాసితులకు పట్టాలు

❖ కియా కార్ల షోరూం ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

**తాడేపల్లి -సూర్య వాస్తవం**

పరిపాలన ఒకే దగ్గర ఉండాలని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని కొలను కొండలో సింహ కియా కార్ల షోరూమ్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మీడియాతో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి కియా మోటార్స్ రావడానికి చంద్రబాబు కారణమని తెలిపారు. ఇప్పుడేమో పరిశ్రమ ఏర్పాటుకు టిసిఎస్ ముందుకొచ్చిందని అన్నారు. జగన్ పాలనలో ఎన్ని కంపెనీలు తెచ్చారో? ఎన్ని ఉద్యోగాలిచ్చారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ తరిమేసిన పరిశ్రమలన్నీ తీసుకొస్తామన్నారు. రాయలసీమకు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, ఉత్తరాంధ్రకు సర్వీసింగ్‌లు, కర్నూలుకు విండ్, సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టులు, సిమెంట్ ఫ్యాక్టరీలు, కడప, చిత్తూరులకు



ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, అనంతపురానికి ఆటోమొబైల్స్, ఉభయగోదావరి జిల్లాలకు ఆక్వా, పెట్రో కెమికల్ పరిశ్రమలు, కృష్ణా, గుంటూరులో అనేక యూనిట్లు, పెట్టుబడులు తెస్తామని వివరించారు. వరద సాయం విషయంలో లోపాలుంటే సరిచేసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెడ్‌బుక్ యాక్షన్ ఇప్పటికే మొదలైందని, వైసిపి వేరే బుక్‌లు పెట్టుకున్నా తమకేమీ భయం లేదన్నారు. గుంటూరులో ఇఎస్ఐ ఆస్పత్రి, మంగళగిరిలో ఎయిమ్స్‌కు నీటి సరఫరాతోపాటు వంద పడకల ఆస్పత్రి నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. మూడు నెలల్లో మంగళగిరిలో భూగర్భ డ్రెయినేజీ పనులు చేపడతామని, దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలిస్తామని తెలిపారు.

## ఎన్‌డీఏకు మద్దతు
# ఉపసంహరించుకోండి
### - నితీష్‌కు అఖిలేష్ సూచన



**లక్నో-సూర్య వాస్తవం**

సోషలిస్ట్ నేత లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ విగ్రహానికి పూలమాల వేయకుండా అడ్డుకున్నందున కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలని సమాజ్ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నితీష్‌కుమార్‌కి సూచించారు. శుక్రవారం జయప్రకాష్ నారాయణ్ జయంతి సందర్భంగా అఖిలేష్ యాదవ్

- మిగతా 2లో..

## లెబనాన్‌పై విరుచుకుపడిన
# ఇజ్రాయిల్



**జెరూసలెం-సూర్య వాస్తవం**

లెబనాన్‌పై ఇజ్రాయిల్ వరుస క్షిపణులతో విరుచుకుపడుతోంది. హిజ్బుల్లా చీఫ్ లక్ష్యంగా గురువారం జరిపిన దాడిలో 22 మంది మరణించగా, 117 మంది గాయపడినట్లు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. ఇజ్రాయిల్ బాంబులతో భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. అయితే ఆ భవనాల్లో హిజ్బుల్లా నేత వఫీక్ సఫా మృతదేహం కనిపించలేదు. నఖౌరా పట్టణంలోని యుఎన్ శాంతి పరిరక్షకుల ప్రధాన కార్యాలయంపై కూడా కాల్పులు జరిపింది. అబ్జర్వేషన్ టవర్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో ఇద్దరు శాంతి పరిరక్షకులు గాయపడినట్లు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. లెబనాన్‌పై తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని యుఎన్ రాయబారి పిలుపునిచ్చారు. అయితే హిజ్బుల్లా కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించే వరకు దాడి కొనసాగుతుందని ఇజ్రాయిల్ రాయబారి పేర్కొన్నారు. లెబనాన్‌లో 2,000 మందికి పైగా మరణించగా, మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారు. 24 గంటల్లో 28 మంది మరణించగా, 113 మంది గాయపడ్డారని లెబనాన్ ప్రతిస్పందన విభాగం గురువారం ప్రకటించింది.

## టాటా ట్రస్టు చైర్మన్‌గా
# నోయెల్ టాటా



**ముంబయి-సూర్య వాస్తవం**

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా రతన్‌టాటా సోదరుడు నోయల్ టాటా నియమితులైనట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. రతన్ టాటా వారసుడిగా నోయల్ కొనసాగనున్నారు. ముంబయిలో శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వయస్సు సంబంధిత అనారోగ్య సమస్యలకు ముంబయిలోని బ్రీచ్ కాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రతన్‌టాటా బుధవారం రాత్రి మరణించిన సంగతి తెలిసిందే. మొత్తం టాటా ట్రస్ట్‌లలో నాలిగింటికి నోయెల్ టాటా (66) చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పలు టాటా కంపెనీలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. టాటాగ్రూప్‌లో 66 శాతం వాటాను టాటా ట్రస్ట్ కలిగి ఉన్నందున నోయెల్ నియామకం ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## జపాన్ సంస్థకు
# నోబెల్ శాంతి బహుమతి




**స్టాకహోం- సూర్య వాస్తవం:** నోబెల్ శాంతి బహుమతి జపనీస్ సంస్థ 'నిహాన్ హిడాంకియో'ను వరించింది. ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలను నివారించడంలో ఆ సంస్థ చేస్తున్న

- మిగతా 2లో..

## పాఠశాలలకు
# క్రీడా సామగ్రి కిట్లు

### - స్పోర్ట్స్ కిట్లను మంగళగిరిలో పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**పిఠాపురం-సూర్య వాస్తవం**

విద్యార్థి దశ నుంచి క్రీడల్లో ఆసక్తి పెంచే లక్ష్యంతో పిఠాపురం నియోజకవర్గాల్లోని పాఠశాలలకు క్రీడా సామగ్రి కిట్లు అందజేయాలని నిర్ణయించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తీసుకున్న చొరవతో త్వరలో పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లు అందనున్నాయి. పాఠశాలల్లో విద్యాబోధనతోపాటు క్రీడలకు ఉన్న సౌకర్యాలపై ఇటీవల పవన్‌కల్యాణ్ ఆరా తీశారు. ఇందులో భాగం గా నియోజకవర్గంలోని 32 ఉన్నత, ప్రా?థమికోన్నత పాఠశాలలు, ప్రా?థమిక పాఠశాలలుకు క్రీడాసామగ్రి కిట్లు సమకూర్చాలని నిర్ణ యించారు. క్రీడల పట్ల

- మిగతా 2లో..

# మంత్రి నాదెండ్ల తనిఖీ..
### - 96,270 కేజీల బియ్యం పట్టివేత



**రాజమహేంద్రవరం-సూర్య వాస్తవం**

రాష్ట్ర ఫౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా పరిధిలో ఈనెల 9న రాత్రి నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 96,270 కేజీల ఫోర్టిఫైడ్ బియ్యం గుర్తించారని జేసీ చిన్నరాముడు తెలిపారు. ఈ మేరకు మంత్రి తనిఖీల్లో పట్టుబడిన బియ్యం వివరాలను గురువారం వెల్లడించారు. నల్లజర్ల శ్రీ వెంకట సత్యరైస్ అండ్ ఫ్లోర్ మిల్లులో ఎటువంటి రికార్డులు లేకుండా ఉన్న రూ. 36.40 లక్షలు విలువ చేసే 80 వేల కేజీల బియ్యం, దేవరపల్లికి చెందిన వరలక్ష్మి రైస్‌మిల్లు యజమాని సిహెచ్. అప్పారావుకు సంబంధిం చిన రూ.12,285 విలువ చేసే 270 కేజీల బియ్యం, దేవరపల్లికి చెందిన శ్రీవెంకటేశ్వరా రైస్‌మిల్లు యజమాని సిహెచ్ హరిబాబుకు చెందిన 16 వేల కేజీల బియ్యం సీజ్ చేసారని తెలిపారు. మొత్తం పట్టుకున్న బియ్యం విలువ రూ.36,52,285లు ఉంటుందన్నారు. సంబంధిత వ్యక్తులపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం కలెక్టర్ (ఫౌరసరఫరాలు) జిల్లా కోర్టులో కేసు నమోదు చేశారన్నారు.

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# ఏపీకి మరో తుఫాను ముప్పు
### - నాలుగురోజులు అతి భారీ వర్షాలు



**అమరావతి-సూర్య వాస్తవం**

ఏపీకి మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనతో రానున్న నాలుగు రోజుల్లో పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది క్రమంగా అల్పపీడనంగా బలపడ నుందని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది.. అది ఈ నెల 13 నుంచి 15 మధ్య వాయుగుండంగా రూపాంతరం చెంది, ఈ నెల 17 నాటికి ఏపీ సమీపంలోనే తీరం దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

**అల్పపీడనం తుఫానుగా మారే అవకాశం**

అల్పపీడనం క్రమేణా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు మధ్య తీరం తాకవచ్చని అంచనా వేస్తున్నారు. అల్ప పీడనం ఏర్పడిన తరువాత దీని కదలిక పైన పూర్తి స్పష్టత వస్తుందని వెల్లడించారు. అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా బలపడి, ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో ఏపీలోకి దక్షిణ కోస్తా ప్రాంతంలో పాటుగా ఉత్తర తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**పలు జిల్లాల్లో వానలు**

ప్రధానంగా ఏపీలోని

- మిగతా 2లో..

## ఎన్‌డీఏకు మద్దతు ఉపసంహరించుకోండి

(మొదటిపేజీ తరువాయి)

పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 'చాలా మంది సోషలిస్ట్ వ్యక్తులు ఎన్‌డిఎ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. నితీష్‌కుమార్ కూడా జయప్రకాష్ నారాయణ్ ఉద్యమం నుండి వచ్చారు. సోషలిస్టును అనుసరించని ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగేందుకు ఇదే మంచి అవకాశం" అని అన్నారు. " లోక్‌నాయక్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేయకుండా అడ్డుకుంది. అయినప్పటికీ ఆయనకు నివాళులు అర్పించాం. " జయప్రకాష్ నారాయణ్ గౌరవార్థం నిర్మించిన విగ్రహాన్ని విక్రయించాలని బిజెపి ప్రభుత్వం యత్నిస్తోందని మండిపడ్డారు. ఇటువంటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని ఎలా ఆశించగలమని ప్రశ్నించారు. కేంద్రంలోని ఎన్‌డిఎలో నితీష్‌కుమార్ పార్టీ జెడియు భాగంగా ఉంది. మంగళవారం జయప్రకాష్ నారాయణ్ వర్ధంతి సందర్భంగా విగ్రహం దగ్గరికి వెళ్లకుండా అడ్డుకోవడంతో సమాజ్‌వాది పార్టీ కార్యకర్తలు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే.

## జపాన్ సంస్థకు నోబెల్ శాంతి బహుమతి

(మొదటిపేజీ తరువాయి)

కృషికి గాను ఈ బహుమతిని ప్రకటించినట్లు నోబెల్ బృందం శుక్రవారం ప్రకటించింది. హిరోషిమా, నాగసాకిల్లో అణుబాంబు దాడి నుండి ప్రాణాలతో బయటపడిన బాధితుల ఉద్యమం ఈ సంస్థ రూపుదిద్దుకుంది. ఈ సంస్థను హిబాకుషా అని కూడా పిలుస్తారు. అణ్వాయుధాలు లేని ప్రపంచాన్ని సాధించడానికి, అణ్వాయుధాలను మళ్లీ ప్రయోగించకుండా ఉండేలా దేశాలను అప్రమత్తం చేసేందుకు ఈ సంస్థ తీవ్రంగా కృషి చేస్తోంది. తమ వెలకట్టలేని అనుభవాల ద్వారా శాంతి కోసం యత్నిస్తున్న బాధితులను ఈ శాంతి బహుమతితో సత్కరిస్తున్నట్లు నోబెల్ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. వర్ణించలేని బాధను వివరించేందుకు, అనూహ్యమైన ఘటనల గురించి ఆలోచించడానికి, అణ్వాయుధాల వలన కలిగే అపారమైన నష్టాన్ని, బాధను గ్రహించడానికి వారి అనుభవాలు సహాయపడతాయని తెలిపింది. సుమారు 80 ఏళ్లుగా యుద్ధంలో ఎలాంటి అణ్వాయుధాలను వినియోగించలేదని కమిటీ ఉద్ఘాటించింది. అణ్వాయుధాల ప్రయోగం నిషిద్ధం కోసం నిహాన్ హిడాంకియో చేసిన ప్రయత్నాలను గుర్తిస్తూ.. నోబెల్ కమిటీ కూడా అణ్వాయుధాలను ప్రయోగించకూడదన్న అంశాన్ని పునరుద్ఘాటించింది. ఈ అవార్డు ప్రకటించడం పట్ల నిహాన్ హిడాంకియో సంస్థ అధ్యక్షుడు తొషియుకి మిమాకి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబును ప్రయోగించిన సంగతి తెలిసిందే.

## పాఠశాలలకు క్రీడా సామగ్రి కిట్లు

ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి పాఠశాలకు రెండు స్పోర్ట్స్ కిట్లు అందించనున్నారు. ఒక్కొక్క కిట్‌కు రూ.25వేలు వ్యయం అవుతుందని అంచనా. ఇందు నిమిత్తం రూ.16 లక్షలు అవసరమవుతాయని గుర్తించారు. ఈ నిధులను సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి సమకూరుస్తామని జిల్లా కలెక్టరు షాన్‌మోహన్ డిప్యూటీ సీఎంకు తెలియజేశారు. పాఠశాలల కు అందించే కిట్లను మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో గురు వారం పవన్‌కల్యాణ్ పరిశీలించారు. ప్రతి కిట్‌లో ఉండే క్రీడల సామగ్రి, నాణ్యతను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు.

## భక్తి శ్రద్ధలతో భక్తులకు సేవలు అందించాలి

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన టీటీడీ ఈవో**




**తిరుమల-సూర్య వాస్తవం:**

ప్రతి రోజూ గరుడ సేవగా భావించి అత్యంత భక్తి శ్రద్ధలతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని టీటీడీ ఈవో జె శ్యామలరావు అన్నారు. తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో శుక్రవారం ఉదయం అక్టోబరు 12న జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాట్లపై చర్చిస్తూ, చివరి రోజు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగులను కోరారు. పుష్కరిణిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత మెరుగ్గా ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. శనివారం చక్రస్నానం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలని, ఆరోగ్య (పారిశుద్ధ్యం), వైద్య, విజిలెన్స్ విభాగాలు మరింత చురుగ్గా పనిచేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సివిఎస్ఓను ఈవో ఆదేశించారు. అనంతరం అదనపు ఈవో మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విభాగం ఇప్పటికే పుష్కరిణి, పరిసర ప్రాంతాలలో సమాచార బోర్డులు ఏర్పాటు చేసిందని, పుష్కరిణి లోపల స్థలం పరిమితంగా ఉండడంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది మరింత జాగ్రత్తగా విధులను నిర్వహించాలని సూచించారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు సివిఎస్‌వో శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల తనిఖీ..

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

### పామాయిల్ రూ.110కే విక్రయించాలి

**- రైతు బజార్లను తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్**

**విజయవాడ-సూర్య వాస్తవం:** ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై విజయవాడలోని రైతు బజార్లను మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ సహా, పంటకాలువ రోడ్డులో ఉన్న రైతు బజార్లను తనిఖీ చేశారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ లీటరు రూ.110కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124కు విక్రయించాలని, అందరికీ కనబడేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించిందని పేర్కొన్నారు. ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్ఠంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలన్నారు. రాష్ట్రంలోని కోటీ 49 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు సదుపాయం ఉండడంతో వారికి సబ్సిడీ ధరలపై వంట నూనె అందిస్తున్నట్లు తెలిపారు. రైతు బజార్‌లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు ఏర్పాటు చేయించారు. ఉల్లి, టామాటా నాణ్యతనూ పరిశీలించి నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప



**తిరుమల-సూర్య వాస్తవం:**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజావరోహణం జరుగనుంది. కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె. శ్యామలరావు ఆదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మట్కి, బంగ్రా కళా నృత్యాలు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అశ్వ వాహన సేవలో టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టు ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి 20 కళా బృందాలు, 528 మంది కళాకారులు పాల్గొన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలకు చెందిన విద్యార్థులచే భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వెంకట కృష్ణ బృందం ప్రదర్శించిన జానపద నృత్యం,శ్రీకాకుళానికి చెందిన వి.మనీష బృందం ప్రదర్శించిన పంజాబ్ బంగ్రా నృత్యం, తిరుపతికి చెందిన కార్తిక్ నాయక్ బృందం ప్రదర్శించిన భరతనాట్యం విశేషంగా ఆకర్షించింది. మదనపల్లికి చెందిన ఎల్. వెంకట రమణ బృందం ప్రదర్శించిన పిల్లనగ్రోవి నృత్యం, తమిళనాడుకు చెందిన తల్కావతి బృందం ప్రదర్శించిన భరతనాట్యం, రాజస్థానుకు చెందిన మయాంక్ తివారీ బృందం ప్రదర్శించిన దాండియా నృత్యం, రాజస్థానుకు చెందిన రూప్ సింగ్ బృందం ప్రదర్శించిన మట్కి కళా విశేషం, మంత్రాలయంకు చెందిన వాజిరాజ్ బృందం ప్రదర్శించిన భజన సంకీర్తన, రాజమండ్రికి చెందిన రోహిణి కుమార్ బృందం ప్రదర్శించిన డప్పు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎ.లక్ష్మీ బృందం ప్రదర్శించిన కోలాటం, రాయచోటికి చెందిన వై.మల్లిఖార్జున బృందం,

తిరుపతికి చెందిన ప్రసన్న కుమారి బృందం, తిరుమలకు చెందిన డి. శ్రీనివాసులు బృందం, కావలికి చెందిన పి.అలేఖ్య బృందాలు ప్రదర్శించిన కోలాటాలు తిరుపతికి చెందిన డాక్టర్ మురళీ కృష్ణ బృందం ప్రదర్శించిన దశావతారాలు రూపకం భక్తులును పరవసింపచేశాయి.

చక్రస్నానం పై అధికారులకు టీటీడీ ఈఓ దిశా నిర్దేశం

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆఖరి ఘట్టమైన చక్రస్నాన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులను టీటీడీ ఈఓ శ్రీ జె.శ్యామలరావు ఆదేశించారు. చక్రస్నాన ఏర్పాట్లపై టీటీడీ అధికారులతో శుక్రవారం తిరుమలలోని ఆస్థాన మండపంలో టీటీడీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్రస్నాన సమయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులందరికీ చక్రస్నాన సమయంలో బాదం పాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. పుష్కరిణీకి నలువైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సిబ్బంది సంయమనంతో భక్తులకు సహకరించి చక్రస్నాన ఘట్టాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈఓ సీ.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, సీపీఆర్వో రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీకి మరో తుఫాను ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

గోదావరి జిల్లాలతో పాటుగా సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనాగా వెల్లడించింది. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటుగా కఅష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, వైయస్ఆర్, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడించింది.

### అరేబియా సముద్రంలో బలపడనున్న వాయుగుండం

తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. కర్నాటక, గోవా తీరాలకు సమీపంలో కేంద్రీకఅతమై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఇది వాయవ్య దిశగా కదులుతూ రెండు లేదా మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలో వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది.

## ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**- 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు**
**- భారీ లక్ష్యాలతో క్లీన్ ఎనర్జీ పాలసీ**
**- ఇంధనశాఖతో అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు**



**అమరావతి -సూర్య వాస్తవం**

విద్యుత్ రంగంలో పెట్టుబడిదారులకు పెద్దపీట వేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐసిఇ) పాలసీ-2024ను సిద్ధం చేసింది. సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్, ఎలక్ట్రోలైజర్స్, బయో ఫ్యూయల్, పిఎస్‌పి, హైబ్రిడ్ ప్రాజెక్టులు, సోలార్ పార్కులు వంటి వాటిల్లో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు భారీ ప్రోత్సాహకాలు, రాయితీలు అందించేలా ఈ పాలసీ రూపొందించింది. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆహ్వానించి..7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని భారీ లక్ష్యాలను నిర్దేశించారు. ఇంధనశాఖ రూపొందించిన ఈ పాలసీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పలు సూచనలు చేసినట్లు తెలిసింది. పాలసీ అంశంపై ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో తన నివాసంలో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న జరగనుంది. ఈ సమావేశంలో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు అందించే భూములు, రాయితీ, పర్యావరణ అనుమతులు వంటి అంశాలపై ఆయా శాఖల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను ఇంధనశాఖ స్వీకరిస్తోంది.

### పాలసీలోని కీలకాంశాలు

రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.75 లక్షల మందికి ఉపాధి అందించాలనే లక్ష్యంగా పాలసీ రూపొందించింది. 2030 నాటికి రాష్ట్రంలో 72.60 గిగా వాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తే లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాష్ట్రంలో 500 విద్యుత్ వాహనాల స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అధికారులు ప్రజల కోసం.. ప్రజలు అధికారులు కోసం కాదు..

**బైండోవర్ పై మానవ హక్కుల సంఘం సీరియస్ .....**
**పత్తికొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ క్రాంతి నాయుడు**

**పత్తికొండ (సూర్య వాస్తవం):**



ప్రశ్నించడం డెమోక్రసీ లో అత్యంత కీలకమైన అంశం, ఇది ప్రాథమిక హక్కు ఎవరు, ఏ స్థాయి అధికారి ఉల్లంఘించిన చర్యలు ఉంటాయనీ రుజువైందని తెలిపారు పత్తికొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ క్రాంతి నాయుడు. పత్తికొండ పట్టణంలో వినకాయచవితి 5 రోజులు నిర్వహించాలి అని నియోజకవర్గ యువత అధికారులను కోరగా అందులో అధికారుల జాప్యం, అధికారుల మార్పు వలన ఎంతో ఇబ్బంది కలగడం మనం చూశామని దాని పై సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకోవాలి అని అప్పటి ఆర్డీఓ ని కోరగా అమే కొందరిపైన బైండ్ ఓవర్ చేయడం జరిగిందనీ దాని పై జాతీయ మానవహక్కుల కమిషన్ కు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించి సదరు అధికారి పైన జిల్లా కలెక్టర్ గారు తగు చర్యలు తీసుపోవాలి అని కమిషన్ ఆదేశించడం జరిగిందనీ తెలిపారు.అధికారులు ప్రజలకోసం కానీ ప్రజలు అధికారులు కోసం కాదన్నారు. మనం డివిజన్ ఏర్పాటు చేసుకుంది అత్యంత వెనుకబడిన మన ప్రాంతాన్ని అభివృద్ధి మరియు సాధికారత దిశగా నడిపించాలి అని కానీ మనల్ని అనగతొక్కడానికి కాదన్నారు. ఈ ప్రాంతం సిఎం, డిసిఎం, మంత్రులను కూడా చూసింది ఒక్క అభివృద్ధిని తప్పా అని ఆయన తెలిపారుఅధికారులు ప్రజలకోసం.... ప్రజలు అధికారులు కోసం కాదు....

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## సంపాదకీయం

### రాజకీయాల్లో
# అనైతిక ధోరణులు


ప్రస్తుత రాజకీయాల్లో అనైతిక ధోరణులు పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు ఆయా రాజకీయా పార్టీలు, రాజకీయ నేతల మధ్య సైద్ధాంతిక విబేధాలు మాత్రమే ఉండేవి. ప్రతిపక్షం, విపక్షం అనే తేడా లేకుండా ఆనాడు రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయ రంగంలోకి అడుగుపెట్టేవారు. రాజకీయ నేతలకు ఆనాటి ప్రజలు అలాగే చక్కటి గౌరవం ఇచ్చేవారు. ఒక రాజకీయ పార్టీకి మరో రాజకీయ పార్టీ, ఒక నేతకు మరో నేత అత్యంత గౌరవం ఇచ్చిపుచ్చుకునే ధోరణి అలనాటి రాజకీయ తరంలో ఉండేది. ఆ తర్వాతి నుంచి రాజకీయాలు క్రమక్రమంగా మలినం అయ్యాయి. రాజకీయాల్లో నైతిక విలువలు మాయమయ్యాయి. రౌడీలు, గూండాలు, కుల , మత పిచ్చి ఉన్నవారు, డబ్బు సంపాదనే ధ్యేయంగా వచ్చేవారు, అధికారం అనే హోదా ఉండాలనుకునే వారు ఎక్కువ సంఖ్యలో రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ప్రారంభమైంది. దీంతో మంచి రాజకీయ నేతలు ఉన్నా వారిని ప్రస్తుత రాజకీయాల్లో వెతికి పట్టుకోవాలంటే చాల కష్టమైన పని. ప్రతీ రాజకీయ పార్టీ గెలుపు గుర్రాలనే ఎన్నికల్లో నిలబెట్టేందుకు వారి గత చరిత్ర, స్వభావం, కేసులు వంటివి పట్టుంచుకోకుండా టికెట్లు ఇవ్వడం ప్రారంభమయ్యాయి. దాంతో రాజకీయాలు నేరాలు కవలలుగా మారాయి. ఇదంతా ఎందుకంటే యాథారాజ తథా ప్రజ అన్నట్లు... ప్రస్తుత రెండు తెలుగు రాష్ట్రాల్లో నాయకులు, వారి అనుచర గణం వ్యవహరిస్తున్న తీరు జుగుప్సను కలిగించేలా ఉంది. తమ ప్రత్యర్థిని లేదా ప్రత్యర్థి పార్టీని దెబ్బతీసేందుకు నైతిక నియమాలు, విలువలను పక్కనబెట్టి మరీ వ్యహరిస్తున్న తీరు దిగజారుతున్న రాజకీయాలకు నిదర్శనంగా చెప్పవచ్చుఒకప్పుడు రాజకీయ నేతలంటే మాట మీద నిలబడే వారే అనే వారు. ఇప్పుడు నోరు జారితేనే, దురుసుగా మాట్లాడితేనే, సీనియర్ అయినా జూనియర్ అయినా నోటికొచ్చిన తిట్లు తిడితేనే నేతలన్న రీతిలో పరిస్థితి మారింది. ప్రత్యర్థి పార్టీని లేదా ఆ పార్టీ అధినేతను ఎవరు బాగా తిడతారో వాళ్లనే రాజకీయ పార్టీ పెద్దలు ప్రోత్సహిస్తున్నారు. దీంతో తల్లి, చెల్లి, కొడుకు, కూతురు అనే తేడా లేకుండా నాయకుల మీద నాయకుల కుటుంబ సభ్యుల మీద ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తున్నారు. సిద్ధాంతాలు, అభివృద్ధి అనే అంశాలు పక్కకు పోయాయి. వ్యక్తిగత విమర్శలు, బెడ్ రూంలో విషయాలు, వ్యక్తిగత అలవాట్లు అభిరుచులపై విమర్శలు -ప్రతి విమర్శలు చేస్తున్నారు. రాజకీయ నైతిక నియమాలను సీనియర్ నేతలే తుంగలో తొక్కుతుంటే, వారి అనుచరణ గణం, పార్టీ కార్యకర్తలు మరింత రెచ్చిపోయి సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన రాతలు, మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలతో ప్రత్యర్థి నేతలను అడ్డుకునే చీప్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతున్నారు. నిజం ఏంటో చెప్పేలోపే ఈ అబద్ధం క్షణాల్లో అందరి మొబైల్స్‌లో ప్రత్యక్షమవుతుంటే ఏం చేయలో తెలియక అటు నేతలు, వారి కుటుంబ సభ్యులు మౌనంగా రోదిస్తున్నారు. ఇదంతా ప్రస్తుత మన నేతల చలవే. ఇలాంటి వారిని ముందుగానే కట్టడి చేయకుండా వదిలేయడంతో రాజకీయం అంటే ఇదే అన్న రీతిలో ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీల్లో ఈ అనైతిక ధోరణి ప్రబలిందిఏపీలో ఓ నాయకుడు ఏకంగా సీనియర్ పొలిటీషియన్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులపైనే అతిగా మాట్లాడటం, దాని మీద స్వయాన చంద్రబాబు రోదించడం మనం టీవీల్లో చూశాం. అదే రీతిలో ప్రత్యర్థి పార్టీ నాయకుడి వైఎస్ జగన్ కుటుంబ సభ్యుల మీద ఇదే రీతిలో ఓ హీరోతో అనైతిక సంబంధాలను అంటగట్టి ప్రచారం చేయడం జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కుమారుడి మీద బాధాకరమైన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఒక్క మాట చెప్పాలంటే మనం ప్రోత్సహించిన మాటల భూతమే ఇప్పుడు అన్ని పార్టీల నేతలను కాటు వేయాలని చూస్తోంది.

అదే రీతిలో తెలంగాణలోనూ ఉద్యమ సమయంలోను, ఇప్పుడు కూడా వివాదస్పద వ్యాఖ్యలను నేతలు చెస్తూనే వస్తూ ఉన్నారు. పరుష పదజాలంతో మాట్లాడితేనే మీడియాలోవార్తలు వస్తాయని కొందరు, పరుషంగా మాట్లడితేనే ప్రజలు జై కొడతారని కొందరు నేతలు ఇష్టారీతిన అనైతిక వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారుగత అసెంబ్లీ సమావేశాల సమయంలో మంత్రి సీతక్కపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెట్టి కొందరు పైశాచిక ఆనందం పొందారు. ఇటీవలే మరో మహిళా మంత్రి కొండాసురేఖ, ఎంపీ రఘునందన్ రావు ఫోటోలతో తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తూ సోషల్ మీడియాలో రచ్చ చేశారు. వీటిపై ఆయా పార్టీలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నా చూసీ చూడనట్లు ఉండటంతో ఆయా పార్టీలో కొందరు అత్యుత్సాహంతో గీత దాటి అనైతిక ప్రచారాలకు పాల్పడుతున్నవైనాలు సంభవిస్తున్నాయి.ఏపీ, తెలంగాణలో ప్రస్తుతం పరుషంగా మాట్లాడట ట్రెండ్ గా మారింది. తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ నేతల మాటలు విన్నా, వారికి కౌంటర్‌గా బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు విన్నా ఎంతటి సంచలనంగా మారాయో మనకు తెలియంది కాదు. తాట తీస్తాం, పూడ్చి పెడతాం, ఉరికించి కొడతాం, బట్టలూడదీస్తాం లాంటి పదాలు తరచూ వినబడుతున్నాయి. చవట, సన్నాసి అంటే రాజకీయనేతలేమో అన్న రీతిలో తమ ప్రసంగాల్లో ఆయా నేతలను తిట్టడం ద్వారా, ఆ పదాలకు పొలిటికల్ లీడర్లే ఓ బ్రాండ్ ఇమేజి తెస్తున్నారు. అంతే కాదు నేతల వ్యక్తిగత అలవాట్ల మీద ప్రచారాలు చూశాం. ఇక కీలకమైన నేతలు డా నోరు జారడం మనం చూస్తున్నాం.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి వారిని నమ్ముకోకండి ముంచేస్తారు అన్న పదం తీవ్ర దుమారం రేపింది. అదే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన మహిళకు ఉచిత బస్ ప్రయాణంపై మాట్లాడుతూ డాన్సులు చేసుకోవడానికా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. సీనియర్ లీడర్లు కూడా కొన్ని సార్లు తెలిసి మాట్లాడినా, తెలియక మాట్లాడినా వెంటనే దానిపై బేషరతుగా తప్పని ఒప్పుకుంటే హుందాగా ఉండేది. దానిపై మౌనంగా ఉంటడం, సమర్థించుకోవడం రెండు తప్పే. ఈ ధోరణి ఇతర నేతలకు, కార్యకర్తలకు తమ నాయకుల్లానే వ్యహరించాలని, మాట్లాడాలని ఓ మోడల్ గా తీసుకునే అవకాశం ఉంది.తాజాగా మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో చేసిన ప్రచారం తెలిసిందే. దీనిపై మంత్రి కొండా సురేఖ ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇది జరిగిన వెంటనే కేటీఆర్‌పై విమర్శలకు దిగిన మహిళా మంత్రి కొండా సురేఖ కూడా సంయమనం కోల్పోయి వ్యక్తిగత అంశాలపై నోరు జారారు. ప్రముఖ హీరోయిన్ సమంత, హీరో అక్కినేని నాగార్జున కుటుంబ వ్యవహారలను కేటీఆర్‌కు ముడిపెడుతూ మాట్లాడటం అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.రెండు తెలుగు రాష్ట్రాల్లో నోటి మాటలు హద్దు మీరుతున్నాయి. పదునైన మాటలు, బాధించే భాషా ప్రయోగం, హేయమైన విమర్శలతో ఒకరిపై ఒకరు వ్యక్తిత్వం దెబ్బతీసుకునేలా వ్యహరిస్తున్న తీరు గర్హనీయం అనే చెప్పాలి.విషయం ఉన్నా లేకున్నా, ప్రాస, యాస, రైమింగ్ వర్డ్స్ కోసం చాలా మంది నేతలు ప్రయాస పడుతున్నారు. పరుష పదజాలం ఉంటేనే అద్భుతమైన ప్రసంగంగా ఆ నేతల వందిమాగదులు, కొన్నిసార్లు కొన్ని మీడియా సంస్థలు గుర్తించే పరిస్థితి ఏర్పడింది.

# కాక రేపుతున్న పుంగనూరు రాజకీయాలు

**తిరుపతి-సూర్య వాస్తవం**







ఏపీలో రాజకీయాలు కాకరేపుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ అధికారంతో విర్రవీగిన వైసీపీ.. కూటమి గెలుపును జీర్ణించుకోలేకపోతుంది. ఏ అవకాశం దొరికినా వదలకుండా రాజకీయాల్ని రంగు మార్చే ప్రయత్నం చేస్తుంది. తాజాగా చిత్తూరు జిల్లా పుంగనూరులో మైనర్ బాలిక హత్య ఘటనతో కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని వైసీపీ తెగ ప్రయత్నించింది. మరి ఈ నేపథ్యంలో ఏం జరిగిందో కానీ వైసీపీ పాలకులు సడెన్ గా యూటర్న్ తీసుకొని రూట్ మార్చేశారు. బాధితురాలి కుటుంబాన్ని స్వయంగా పరామర్శిస్తామని హామీ ఇచ్చిన మాజీ సీఎం జగన్? టూర్ క్యాన్సిల్ చేసుకున్నారు. కాగా ఈ విషయాన్ని వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి స్వయంగా ప్రకటించారు.పుంగనూరు బాలిక హత్య కేసుతో రచ్చ సృష్టించాలని ప్రయత్నాలు చేసిన వైసీపీ వెనక్కి తగ్గింది. ఆర్థిక కారణాలతో జరిగిన ఆ చిన్నారి హత్యను? అత్యాచారం జరిగిందని ప్రచారం చేస్తూ నానా రచ్చ చేసిన వైసీపీ ప్రస్తుతం వెనక్కి తగ్గింది. కూటమి ప్రభుత్వంతో పాటు సీఎం చంద్రబాబుపై సైతం విమర్శలు గుప్పించిన వైసీపీ నేతలు పుంగనూరులో పర్యటిస్తామని సైతం ప్రకటించారు. మాజీ సీఎం జగన్ బాధిత కుటుంబాలతో మాట్లాడి నిజాలు నిగ్గు తేలుస్తారని ప్రచారం చేసిన నేతలు మాటలు బెడిసికొట్టాయి. ప్లాన్ మార్చేస్తూ? జగన్ పుంగనూరులో పర్యటించటంలేదంటూ మాజీ మంత్రి పెద్ది రెడ్డి తెలిపారుఇక చిత్తూరు జిల్లా పుంగనూరులో మైనర్ బాలిక సెప్టెంబర్ 29న అదృశ్యమయింది. 3 రోజుల పాటు 11 టీమ్స్ తో పోలీసులు, డాగ్ స్కాడ్స్ గాలింపు చర్యలు చేపట్టారు. డిఐజీతో పాటు చిత్తూరు ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి? అక్టోబర్ 2న పుంగనూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో బాలిక మృత దేహాన్ని గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా పోస్టు మార్టం రిపోర్టులో బాలికపై అత్యాచారం జరగలేదని వెల్లడైంది. నగదు లావాదేవీలే బాలిక హత్యకు కారణంటూ పోలీసులు విచారణలో తెలిపారు. బాలిక తండ్రి నడుపుతున్న ఫైనాన్స్ వ్యాపారంలో నెలకొన్న లావాదేవీల వివాదమే బాలికను హత్య చేయడానికి దారి తీసిందని చెప్పుకొచ్చారు. అత్యాచారం జరగలేదని పోస్టు మార్టంలో వెల్లడైందని తెలిపారు.ఈ ఘటనపై హోం మినిస్టర్ వంగలపూడి అనిత స్పందించారు. మంత్రులు ఫరూక్, రాంప్రసాద్ రెడ్డి, అనిత స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సీఎం చంద్రబాబు బాధితురాలి తండ్రితో ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని.. ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తామని హామీ ఇచ్చారు. ఇక ప్రభుత్వం ఇంత సీరియస్ గా స్పందించే ఈ విషయంపై వైసీపీ రాజకీయాలకు సిద్ధమైంది. పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. తమ అధినేత మాజీ సీఎం జగన్ వచ్చి పరామర్శిస్తారని హామీ ఇచ్చారు. మరి ఏమైందో కానీ రూట్ మార్చిన పెద్దిరెడ్డి జగన్ రావటం లేదని ప్రకటించి సైడ్ అయిపోయారు.

# సంక్షేమానికే పెద్ద పీట

## చంద్రబాబు పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్...


**అమరావతి-ఆంధ్రనాడు, అక్టోబర్ 11**




చంద్రబాబు అంటే ఒక విజినరీ..చంద్రబాబు అంటే అభివృద్ధికి చిరునామా..చంద్రబాబు అంటే ఒక పక్కా ప్రణాళిక..ఇలా చంద్రబాబు గురించి చాలా రకాలుగా చెప్పుకోవచ్చు.ఒక రాజకీయ పార్టీ నాయకుడికి అనేక పార్శ్యాలు ఉంటాయి.చంద్రబాబులో సైతం అవి వెతకవచ్చు.కానీ ఆయన మాత్రం ఒక పాలనా దక్షుడు.ఈ విషయాన్ని ప్రత్యర్థులే ఒప్పుకుంటారు. 24 గంటల్లో 16 గంటలపాటు ప్రజల కోసమే పనిచేసే నాయకుడు చంద్రబాబు. తాను పనిచేయడమే కాదు అందరూ పని చేస్తేన..మంచి ఫలితాలు వస్తాయని భావిస్తారు.ఈ క్రమంలోనే ఆయనకు వ్యతిరేకించిన వారు ఎక్కువయ్యారు. ఆ విషయాన్ని పక్కన పెడితే..ప్రజలు ఎంతో నమ్మకంతో ఈసారి ఆయనను గెలిపించారు.ఈ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.ఆయన పాలన వంద రోజులు దాటింది. నాలుగు నెలలకు సమీపిస్తోంది. అందుకే చంద్రబాబు నవ పాలన ఎలా ఉందన్న విషయం ఇప్పుడు ఆసక్తిగా మారింది. నాలుగు మాసాల్లో చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాల పైన చర్చ సాగుతోంది. పనిచేయాలంటే యంత్రాంగం ముఖ్యం. అందుకే పాలన యంత్రాంగం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు. ఐఏఎస్ ల నుంచి ఐపీఎస్ ల వరకు అందర్నీ మార్చేశారు. కూటమి సర్కార్ లక్ష్యాలను సాధించే వారికి, మనసెరిగి పనిచేసే వారికి పెద్ద పీట వేశారు. అదే సమయంలో గత వైసిపి సర్కారు ప్రాధాన్యాలను వదిలిపెట్టని వారిని దూరంగా ఉంచారు. తద్వారా పాలన యంత్రాంగం పై చంద్రబాబు తనదైన ముద్ర వేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధినిసమ ప్రాధాన్యమిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు సమీకరించడం, యువతకు అవకాశాలు కల్పించడం విషయంలో దూకుడుగా ముందడుగు వేస్తున్నారు. వైసిపి దెబ్బతో దూరమైన కంపెనీలను తిరిగి తెచ్చేందుకు శతభితాల ప్రయత్నిస్తున్నారు.ఐదేళ్ల వైసిపి పాలనలో రాజధానిలేని రాష్ట్రంగా మిగిలింది ఏపీ.అందుకే అమరావతి రాజధాని నిర్మాణంపై దృష్టి పెట్టారు చంద్రబాబు.కేంద్రం నుంచి నిధులు పొందగలిగారు.అదే సమయంలో వైసీపీ విధానాలతో అమరావతి నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను, సంస్థలను తిరిగి తెచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో చాలావరకు సక్సెస్ అయ్యారు కూడా. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కంపెనీలను ఆహ్వానిస్తున్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టారు.ఒకవైపు ప్రభుత్వ కొలువులు, మరోవైపు ప్రైవేటు ఉద్యోగాలు పొందే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. సంక్షేమంలో కూడా కీలక అడుగులు వేయగలిగారు. పింఛన్ల పెంపుతో పాటు బకాయిలను సైతం అందించగలిగారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాల సమస్య లేకుండా చేయగలిగారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు.15 రూపాయలకే పేదవాడి ఆహార అవసరాన్ని తీర్చగలిగారు.దీపావళి నుంచి గ్యాస్ సిలిండర్లు అందించేందుకు సిద్ధపడుతున్నారు.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంపై సన్నాహాలు చేస్తున్నారు.రైతులకు సాగు పెట్టుబడి,పిల్లలు చదువుకునేందుకు ప్రోత్సాహం వంటి మంచి విషయాల్లో సైతం సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు.మొత్తంగా నాలుగు మాసాల నవ పాలనలో చంద్రబాబుకు మంచి మార్కులు పడుతున్నాయి.

# పట్టుబిగిస్తున్న నారా లోకేష్

**విజయవాడ-ఆంధ్రనాడు, అక్టోబర్ 11**



నారా లోకేష్ పై ప్రత్యర్థులు చేయని ప్రచారం లేదు. కానీ తనకు తానుగా పనితనం నిరూపించుకుని ముందుకు సాగారు లోకేష్. ఈ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. పోగొట్టుకున్న చోట వెతుక్కున్నారు. గెలిచిన తర్వాత హంగు ఆర్భాటానికి దూరంగా ఉన్నారు. తనకు దక్కిన మంత్రి పదవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. తనదైన మార్కు కనిపించేలా చూస్తున్నారు. ముఖ్యంగా ఏపీ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో విద్యావ్యవస్థలో అనేక లోపాలు వెలుగు చూశాయి. వాటిని సరి చేసే పనిలో ఉన్నారు లోకేష్. నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని వైసిపి ప్రజాప్రతినిధులు చెప్పుకుంటూ వచ్చారు.కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది.పాఠశాలల సర్దుబాటు,విలీన ప్రక్రియతో వేలాది విద్యాసంస్థలు వృధాగా ఉన్నాయి.వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారు.విద్యారంగ సమస్యలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు.సాధారణంగా ముందు ప్రభుత్వ పథకాలకు తర్వాత వచ్చే ప్రభుత్వం మంగళం పలకడం వైసిపి నుంచి ప్రారంభం అయింది.కానీ అందుకు విరుద్ధంగా లోకేష్ విద్యావ్యవస్థలో జగన్ ప్రవేశపెట్టిన పథకాలపై ఫోకస్ పెట్టారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలపై ఆరా తీశారు. వాటి చెల్లింపులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల విశాఖలో పర్యటించారు నారా లోకేష్.అక్కడ వివిధ అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో వినతులు స్వీకరించారు. కేవలం లోకేష్ పర్యటన షెడ్యూల్ విశాఖకే పరిమితం అయింది. కానీ అదే సమయంలో శ్రీకాకుళం జిల్లాలోని ఓ పాఠశాల లో భవనం పైనుంచి జారిపడి ఓ విద్యార్థి మృతి చెందాడు. కేవలం నాడు నేడు పథకంలో భాగంగా చేపట్టిన నిర్మాణంలో నిర్లక్ష్యం మూలంగా ఆ బాలుడు ప్రాణం కోల్పోయాడు. దీనిపై లోకేష్ స్పందించారు. ఎటువంటి హంగు ఆర్బాటం లేకుండా.. శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్లారు. పాఠశాలల్లో నాడు నేడు భవనాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లోకేష్ రాష్ట్ర మంత్రి. ఆపై ముఖ్యమంత్రి తనయుడు. తెలుగుదేశం పార్టీకి భావినేత. కానీ ఇవేవీ లోకేష్ పట్టించుకోలేదు. స్వయంగా పార్టీ శ్రేణులతో మమేకం అవుతున్నారు. రాష్ట్రమంత్రిగా తన శాఖల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. గెలిచిన వెంటనే తనను గెలిపించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజాదర్బార్ను ప్రారంభించారు. రోజులో కొద్ది గంటలను వారికోసం కేటాయిస్తున్నారు. అయితే అలా ప్రారంభించిన వినతుల విభాగం ఒక్క మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో ఆగడం లేదు.రాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న ప్రజలు నేరుగా లోకేష్ కు పత్రాలు అందిస్తున్నారు.

అయితే పార్టీలోనూ లోకేష్ మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది.గత ఐదేళ్లుగా ఆయన వ్యవహరించిన తీరు కూడా టిడిపి శ్రేణులను ఆకట్టుకుంది.టిడిపి శ్రేణుల సమన్వయంతో సాధించిన ఈ గెలుపుతో.. వారికి న్యాయం చేయాలన్న ప్రయత్నంలో లోకేష్ ఉన్నారు.అందుకే నామినేటెడ్ పోస్టుల భర్తీ బాధ్యతను చంద్రబాబు లోకేష్ కు అప్పగించారు.మున్ముందు లోకేష్ ప్రభుత్వంతో పాటు పార్టీలో యాక్టివ్ రోల్ ప్లే చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## డిప్యూటీ తహశీల్దార్ గా బి.వేణు గోపాల్



**దువ్వూరు, సూర్య వాస్తవం:** దువ్వూరు మండలం డిప్యూటీ తహసీల్దార్ గా బి.వేణు గోపాల్ బాధ్యతలు చేపట్టారు. దువ్వూరు లో డిటి గా పనిచేస్తున్న అలీ ఖాన్ బద్వేలు రేషన్ గోడను డిటి గా బదిలీ పై వెళ్లారు. జమ్మలమడుగు లో డిటి గా పనిచేస్తున్న వేణు గోపాల్ దువ్వూరు డిటి గా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ అధికారులతో కలిసి పనిచేసి సక్రమంగా తన విధులు నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం సాగుకు అధిక ప్రాధాన్యత



**సిద్దవటం సూర్యవాస్తవం:** ప్రకృతి వ్యవసాయం సాగు చేసేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఏడీఏ నాగరాజ అన్నారు. సిద్ధవటం మండలంలోని టక్కోలు రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రకృతి వ్యవసాయంతో సాగు చేస్తున్న పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానంలో సాగు చేసేందుకు ప్రోత్సహిస్తుందని చెప్పారు. రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రీయను ఎరువులు వాడకం పెంచాలని ఆయన పేర్కొన్నారు.

## నిత్యావసర ధరలపై చంద్రబాబు ప్రభుత్వం బాదుడు





**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** చంద్రబాబు ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచి మోదుడే మోదుడు అంటూ ప్రజలపైన భారం మోపిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు నందు గల వీధులలో నిత్యవసర వస్తువుల ధరల పెంపుపై వినూత్న రీతిలో ప్రజల వద్దకు వెళ్లి పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి, ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ మల్లెల ఝాన్సీరాణీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో తన తల్లి దివంగత చంద్రలీలమ్మ వర్థంతి సందర్భంగా న్యాయవాది సుమంత్ కుమార్ శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మనిషి జన్మనిచ్చిన తల్లి తండ్రుల విలువ గుర్తించాలని, ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలని, వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదు అని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలాజీ, మస్తాన్, దినేశ్ లు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ



**బంగారుపాలెం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 9వ రోజు శ్రీ మహిషాసుర మర్థిని అలంకరణతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉభయదారులుగా తగ్గు వారి పల్లెకు చెందిన కుప్పమ్మ చంద్రాచారి వీరు అమ్మవారికి అలంకరణలు చేసి వారి కుటుంబం తరపున మ్రొక్కు బడులను తీర్చుకున్నారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి అన్న ప్రసాదాలను చేపట్టారు. అమ్మవారి దర్శనానికి చుట్టుపక్కల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్ రాజేంద్రనాయుడు, రాజేంద్ర నాయుడు శివలింగయ్య రామ్మూర్తి నాయుడు సుబ్బానాయుడు వేణుగోపాల్ నాయుడు శంకరయ్య తులసి మురళి ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్‌లో విజయదశమి ఉత్సవం విజయవంతం







**మైదుకూరు సూర్య వాస్తవం:** సాహసకేల్, సంస్కృతి చరిత్ర, దేశభక్తి పాటలు, ప్రసంగాల, సామూహిక ప్రదర్శన, కర్రసాము, కరాటి, ఆటలు, యోగ ఆసనా ద్వారా యువత దృఢత్వం చేస్తున్న ఆర్ఎస్ఎస్ చిన్న వయసు నుండి దేశభక్తి అలవర్చుకొని రాజకీయ, ఉద్యోగవృత్తిలో నిజాయితీ నిబద్ధతగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ ముఖ్య అతిథి బీరం సుబ్బారెడ్డి, బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల అధినేత ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో భారత్, భారతజాతికి అపకీర్తి జరుగుతే సహించేది లేదు దేశరక్షణలో ఆర్ఎస్ఎస్ వక్త వి.లక్ష్మణ్ విభాగ్ ప్రచారక్ అనంతపురం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గత 99 సంవత్సరాలుగా ప్రజలలో దేశభక్తిని క్రమశిక్షణ సమైక్యత సమరసిత మొదలగు గుణాలను నిర్మాణం చేస్తూ మన దేశాన్ని జగద్గురు స్థానంలో నిలవాలని కృషి చేస్తున్నది సంఘశిక్షణ పొందిన స్వయం సేవకులు వివిధ రంగాలలో నిస్వార్ధంగా పనిచేస్తున్నారు. ఆది భారత నిర్మాణం యువకుల పైన ఆధారపడి ఉన్నదని, సంఘశిక్షణ పొందిన దేశ భవిష్యత్తుకు మరింత ఉపయోగమే ఉద్దేశంతో ఏడు రోజులపాటు శిక్షణ పొంది. ఇందులో యోగా, కర సాము, కరాటే, ఆటలు, దేశభక్తి పాటలు, సంస్కృతి, చరిత్ర మొదలగు విషయాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన శిక్షణ పొందిన దేశం నిర్మాణంలో భాగస్వామ్యలం అవుతున్నామని అందులో భాగంగా సార్వజనీకోత్సవ, విజయదశమి ఉత్సవ మైదుకూరులో నిజి ప్రియ హిందూబంధు ఆహ్వానము మేరకు ప్రాథమిక శిక్షావర్గ, శిక్షణా కార్యక్రమం ఏడురోజులు అక్టోబర్ 4శుక్రవారం నుండి అక్టోబర్ 10, గురువారం వరకు మన మైదుకూరుపట్టణంలో మేధా డిఫెన్స్ అకాడమీ, కడప రోడ్లో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చివరిరోజు అక్టోబర్ 10వ తేదీ సార్వజనీకోత్సము, మైదుకూరు ఖండ విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రారంభిక వర్గ, ప్రాథమిక వర్గ శిక్షణ పొందిన 290 మంది యువకులు శిక్షణ పొందారు కార్యక్రమం చూడటానికి వచ్చిన 250 మంది హిందువులు, స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మన మందరము కుటుంబసమేతంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉంది

**ఆర్ఎస్ఎస్ కార్యవర్గ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిది:** బీరంసుబ్బారెడ్డి, బీరం శీధర్ రెడ్డి విద్యాసంస్థల అధినేత, వక్త శ్రీ వి.లక్ష్మణ్, విభాగ్ ప్రచారక్, అనంతపురం వర్గ కార్యవాహ, ఆర్. మురళి మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన అతిథులు వక్తలు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ హిందుత్వాన్ని పుంజుకొని దేశంలో సేవకే పరిమితమై అంకితభావంతో పనిచేస్తుందని సంస్కృతి సాంప్రదాయాలకు జాతి నిర్మాణానికి దేశానికి ఎటువంటి అపకీర్తి వచ్చిన వాటిని నిర్మూలించడానికి ఆర్ఎస్ఎస్ ముందు ఉంటుందని, హిందూ సమాజాన్ని "బలపరచడానికి" హిందూత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడం, భారతీయ సంస్కృతిని, దాని నాగరికత విలువలను సమర్థించే ఆదర్శాన్ని ప్రచారం చేయడం సంస్థ లక్ష్యం గా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను సంక్షిప్తంగా ఆర్.యస్.యస్. అంటారు. భారతదేశంలో ఇది ఒక హిందూ జాతీయ వాద సంస్థ. డా.కేశవ్ బలీరాం హెడ్గేవార్ ఈ సంస్థను మహారాష్ట్ర లోని నాగపూర్లో 1925లో విజయదశమి నాడు మొదలు పెట్టారు. ప్రారంభ ప్రేరణ హిందూ క్రమశిక్షణ ద్వారా పాత్ర శిక్షణ ఇవ్వడం, భారతీయ హిందూ సమాజాన్ని ఒక హిందూ రాష్ట్ర (హిందూ దేశం) గా ఏర్పాటు చేయడం. వ్యాయామ ద్వారా యోగా,కరసాము, కరాటి వ్యక్తిని దృఢంగా బలపరిచి తను తాను కాపాడుకుంటూ దేశాన్ని రక్షించడానికి శక్తియుతంగా యువతరాన్ని తయారు చేస్తుందని ఈ సంస్థ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం యొక్క విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తుంది., హిందూ సమాజాన్ని "బలోపేతం చేయడానికి" హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుంది.. ఇది రెండవ ప్రపంచ యుద్ధంలో యూరోపియన్ మితవాద సమూహాల నుండి ప్రారంభ ప్రేరణ పొందింది. క్రమంగా, ఆర్ఎస్ఎస్ ప్రముఖ హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగింది, అనేక అనుబంధ సంస్థలకు దారితీసింది, దాని సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి అనేక పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లను స్థాపించింది.ఆర్.ఎస్.ఎస్ నలభై లక్షల సేవకులను కలిగి ఉన్న ప్రపంచం లోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా ఖ్యాతి గాంచింది. ఇది ముఖ్యంగా సేవ, విద్య పరమైన హిందూజాతీయ వాది స్వచ్ఛందమైన సేవ సంస్థ .ఆర్.ఎస్.ఎస్ దాని దేశం ఒక్క భావజాలం పట్ల నిస్వార్థ సేవేనని చెప్తుంది.దాని యొక్క ఆశయాల్లో భారతదేశపు ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాల్ని నిలబెట్టడమే అన్నిటి కంటే విలువైనవని చెబుతుంది. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులును కలిగి ఉండటం వలన దాని యొక్క సభ్యులలో ఆర్థిక, సాంస్కృతిక, భాషా వృత్తులకు చెందిన వారు ఉన్నారు. కొందరు వారి యొక్క రంగాల్లో విజయవంతమైన పాత్రను పోషించారు. ఆర్.ఎస్.ఎస్ స్వచ్ఛంద సేవకులను దాన్ని యొక్క భావజాలాన్ని జీవితంలో ప్రతి అడుగులో పాటించడానికి ప్రోత్సహిస్తుంది.అందువలన ఆర్.ఎస్.ఎస్ సేవకులు వారి యొక్క రంగాల్లో ప్రత్యేకంగా రాజకీయాలు, విద్య, మేథస్సు, పరిపాలన వంటి రంగాల్లో తనదైన ప్రభావం చూపిస్తారు. ఆర్.ఎస్.ఎస్ తన భావజాలానికి తగినట్టుగా ఒక కొత్త భావజాల వ్యవస్థను సృష్టించుకొని మెల్ల మెల్లగా దేశం యొక్క భావజాలన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తుంది. విద్య, విద్యార్థులకు, కార్మికులకు ప్రత్యేకమైన శాఖలు స్థాపించారు. ఆర్ఎస్ఎస్ మరొక మితవాద సంస్థ, ఇది హిందూ మతం నుండి దాని విలువలను తీసుకున్నప్పటికీ, మతాన్ని ప్రోత్సహించడానికి నరకం కాదు. సంక్షోభ సమయంలో దేశానికి సేవ చేయగల, సమాజంలో మంచి మానవులుగా జీవించగలిగే ఆరోగ్యకరమైన, సంస్కారవంతులైన వాలంటీర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఉంటుంది ఆర్ఎస్ఎస్ హిందూ దేవ దేవతలలో ఆయుధం లేని దేవతలు ఎవరు లేరని ఒక విజయాన్ని సాధించడానికి ఆయుధం ఎంత అవసరమని, సనాతన ధర్మం నుంచి చెప్పుకొచ్చాయని మహిషాసురుని చంపడానికి పది అవతారాలకుల దుర్గమ్మ తల్లి ఆయుధంతోనే సంహరించిందని, ఈ దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరులు పై ఉందని, ఈ దేశ సంపద అమరవీరుల త్యాగ పలితాలు దేశ గౌరవాన్ని కాపాడే విధంగా ప్రపంచ దేశాలలో భారతదేశం అఖండ స్థాయిలో ఉందని దేశాన్ని అపకీర్తి తెచ్చేలా ఎటువంటి హింసలకు పాల్పడిన ఎవరు మాట్లాడిన సహించేది లేదని తెలిపారు.

## వైయస్సార్ కడప జిల్లాగా ప్రతిపాదన జరగాలి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**




**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు భారతీయ జనతా పార్టీ సీనియర్ బిజెపి నాయకుడు బి పి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా పేరు లో వైయస్సార్ కడప జిల్లా గా మార్పిడి చెయ్యవలెనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనను వైకాపా వ్యతిరేకం చెయ్యడం కడప అనే పేరు పైన వారికి ఉన్న వ్యతిరేకత తెలియచెస్తున్నది. కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవింద్రనాథ్ రెడ్డి పుట్టిపెరిగిన ఊరు చీమలవాగుపల్లే(తాడిపత్రి) మరి అయన సోంత ఊరు వదిలి బ్రతుకుతెరువు కోసం పులివెందుల తరువాత రైల్వే కోడురు లలో మకాం వెసారు అలాంటి వ్యక్తి ప్రొద్దుటూరు లో రోజుల వయస్సు నుండి నేటివరకు ఒకే ఊరు పేరు చెప్పుకుంటున్న సత్యకూమార్ యాదవ్ ను విమర్శలు చెయ్యడం హాస్యాస్పదం హక్కుఅధికారులు గురించి మాట్లడెముందు బాధ్యతలు గుర్తెరగాలి భాజపా మరియు సత్యకూమార్ యాదవ్ కడప జిల్లా అభివృద్ధికి నిరంతరం పనిచెసారు చెస్తున్నారు మరి 1989 నుండి వైయస్ కుటుంబం చెతిలో కడప లోకసభ ఉన్న ఒక్క రైలుమార్గం రాలేదు ఒక్క కేంద్రం ప్రభుత్వం సంస్థ తెలెదు ప్రతి ఒక్క విషయం లో విఫలం అయ్యారు గాలేరు నగరి కాని తెలుగుగంగ కాని వైయస్ రాజశేఖర రెడ్డి ప్రతిపాదించిన ప్రాజెక్టు కాదు పైగా పులివెందులలో కూడ పార్నపల్లె రిజర్వాయర్ భాజపా మద్దతు తో తెలుగుదేశం పార్టీ ప్రారంభం చెసింది ఉన్న ఒక్క కేంద్రం ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన కేంద్రం మైదుకూరు నుండి ఎత్తి వేసారు ఇంత ఎలా పులివెందుల లో నేడు 3 జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి అందులో ముఖ్యమైనది గండి నుండి వెళ్ళె జాతీయ రహదారి సత్యకూమార్ యాదవ్ గారి ప్రతిపాదన తో మంజూరు అయినది గండి అంటే ఇడుపులపాయలో పోయో దారి అనికూడా రవీంద్రనాథ్ రెడ్డి గారికి తెలియక పోవచ్చు సత్యకూమార్ యాదవ్ చిన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి తమరు డాక్టర్ వైయస్ఆర్ నీడన ఎదిగిన వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వైయస్సార్ జిల్లా ను వైయస్సార్ కడప జిల్లా గా మార్చి వలెనని భాజపా డిమాండ్ చెస్తున్నది అని తెలపడం జరిగింది.

## ఎంతోమంది మేధావులు చదివిన పాఠశాల కుప్పకూలింది

**- విద్యాశాఖ పిల్లలకి నాణ్యత విద్య కల్పించాలి**

**- విద్యార్థి తల్లిదండ్రులు**




పాలసముద్రం మండలంలో మరమ్మత్తులకు గురై శిథిలావస్థకు చేరిన ఓ పాఠశాల భవనం ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. ఈ వార్తతో ఆ గ్రామ ప్రజలు నిలువునా భయంతో వణికిపోయారు. అదృష్ట వశాత్తు దసరా సెలవులు కావడంతో పాఠశాల భవనంలో ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండలంలో పాల సముద్రం పంచాయతీ శ్రీబొమ్మరాజు పురంలో పాఠశాలకు రెండు గదులు ఉన్నాయి. ఓ గది శిథిలావస్థకు చేరడంతో మరొక దాంట్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం శ్లాబ్ కూలిపోయింది.సెలవు రోజుల్లో సైతం చిన్నారులు ఇక్కడ ఆడుకుంటుంటారు. ఘటన సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గతంలో 20 మంది చదువుతుండగా భవనాల పరిస్థితి చూసి వేరే పాఠశాలలో చేరిపోయారు. ప్రస్తుతం ఇక్కడ 8 మంది చదువుతున్నారు.విద్య పట్ల విద్యార్థులకు ఏ ప్రభుత్వం వచ్చిన నాణ్యమైన వసతి కల్పించి సక్రమంగా విద్య చెప్పాలని. ఇలాంటి పాఠశాలలో పిల్లల్ని వేసి ఉంటే ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని. అందుకే తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలు వేయడం జరుగుతుందని. ఇప్పటికైనా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు మండలంలో ప్రతి పాఠశాలను పరిశీలించి విద్య పట్ల చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మిద్దె పైనుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** మిద్ది పైనుంచి పడి మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం బి కొత్తకోట మండలంలో జరిగింది. ప్రమాదానికి సంబంధించి బాధితురాలి కుటుంబ సభ్యులు, మదనపల్లె జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీ కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీ, గుడిపల్లెకు చెందిన కే. వెంకటరమణమ్మ(63) శుక్రవారం వర్షం వస్తోందని మిద్ది పైన ఆరవేసిన బట్టలు తీసుకు రావడానికి పైకి వెళ్ళింది. బట్టలు తీసుకుని మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి తీవ్రంగా గాయపడింది. కుటుంబీకులు గమనించి వెంటనే బాధితురాలిని స్థానిక బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్సల అనంతరం ఆమెను తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కుటుంబీకులు ఆమెను అక్కడి నుంచి తిరుపతి రుయాకు తరలించారు.

## అన్నదానం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక బుడగజంగం కాలనీలో వెలసిన శ్రీ జమ్ములమ్మ పరమేశ్వరీదేవి ఆలయం నందు శుక్రవారం బుడగజంగం కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అన్నదానంలో భాగంగా ఈ సంవత్సరం 5000 మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రార్థించారు.

## తాగు నీటి సమస్య పరిష్కారం

**- మట్లీ సర్పంచి నాగార్జునాచారి**



**వీరబల్లి -సూర్య వాస్తవం:** మండలంలోని మట్టి గ్రామ పంచాయతీలో నెలకొన్న నీటి సమస్యను శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ సోమార్పు నాగార్జున చారి గ్రామంలో త్రాగునీరు సమస్య లేకుండా తీర్చారు. శుక్రవారం ఆయన గ్రామపంచాయతీ లోని గంగాపురంలో గవర్నమెంట్ స్కీం బోరు స్టాటరు రిపేర్ కావడంతో రిపేరు చేయించి మళ్లీ కొత్త పైపులుఅమరచడం జరిగినది మట్టి గ్రామపంచాయతీలో త్రాగునీరు సమస్య ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని గ్రామ సమస్యలు తీర్చడానికి ప్రజల కోసం నిరంతరం కష్టపడు తున్నానని ఆయన తెలిపారు. గ్రామంలో ఏదైనా సాధించవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రఘురామయ్య నాగరాజా రామకృష్ణ స్వామి కనితి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దవటంలో తపాలా శాఖ ర్యాలీ




**సిద్దవటం సూర్యవాస్తవం:** మండల కేంద్రమైన సిద్దవటంలోని పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తపాలా వారోత్సవాల్లో భాగంగా ర్యాలీని నిర్వహించామని సిద్దవటం సబ్ పోస్టు మాస్టర్ పి. రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప పోస్టల్ సూపరింటిండెంటు జి. రాజేష్, ఇన్స్పెక్టర్ ఎన్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు సిద్దవటం సబ్ పోస్టాఫీస్ పరిదిలో డాక్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రొగ్రాం (డీసీడీపీ) నిర్వహించామన్నారు. ఈ డీసీడీపీ ప్రోగ్రాం ద్వారా సిద్దవటం ప్రజలకు పోస్టాఫీస్‌లో పథకాల గురించి అవగాహన కల్పించామన్నారు. పోస్టాఫీస్ లోని పథకాలు ఆర్డి, ఎస్బి, సుకన్య, టైమ్ డిపాజిట్, మంలీ ఇంట్రస్టు స్కీం, సీనియర్ సిటీజన్స్ స్కీం, కిసాన్ వికాస్ పత్రం, నేషనల్ సేవింగ్ సర్టిపికెట్, ఇండియాపోస్ట్ పేమెంట్ బ్యాంకు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి స్కీములు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రేషన్ షాపులో నిత్యావసరాలను అందించాలి



**పులివెందుల, సూర్య వాస్తవ ప్రతినిధి:** నిత్యం ప్రజలకు అవసరమైన కొబ్బెర ,తెల్లవాయి పామాయిల్ ను ప్రభుత్వం వెంటనే సబ్సిడీ రూపంలో ప్రజలకు అందివ్వాలని వైసిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒతురు రసూల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీనివల్ల ప్రజలు ఎవరూ కూడా కొనలేని తినలేని పరిస్థితిలో ఉన్నారని ఇటువంటి నిత్యవసరాలను వెంటనే ప్రభుత్వం పేద ప్రజలకు సబ్సిడీ రూపంలో అందించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అసలే వర్షాలు సక్రమంగా పడక పంటలు కూడా అంతత మాత్రమే ఉన్నాయని పనులు కూడా లేక ఇంటి వద్దనే ప్రజలు ఉంటూ అనేక ఇబ్బందులను పడుతున్నారని ఆయన అన్నారు .రేషన్ షాపులలో వీటిని ప్రజలకు నెలనెలా అందించి ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రజలను ప్రభుత్వం ఆదుకొని పక్షంలో ప్రజల తరఫున వైసీపీ పక్షాన పోరాడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్ రెడ్డి, చంటి, శేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో మహిళపై కత్తితో దాడి



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** పాత కక్షలతో మహిళపై కత్తితో దాడి జరిగిన సంఘటన శుక్రవారం బి.కొత్తకోట మండలంలో వెలుగు చూసింది.బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రాజారెడ్డి తెలిపిన వివరాలు.. బి.కొత్తకోట మండలం, గోళ్లపల్లె పంచాయతీ, రఘునాథపురానికి చెందిన ఎ.రావణమ్మ(48)కి అదే ఊరికి చెందిన గణేశ్ కు ఆవుల గొడవ విషయమై పాతకక్షలు ఉన్నాయి. గురువారం అర్ధ రాత్రి గ్రామంలో జరుగుతున్న గొడవ వద్ద నిలబడి ఉన్న రవణమ్మను గమనించిన గణేశ్ చాటుగా వెళ్లి కత్తితో దాడి చేశాడు. ఆమె కేకలు వేయడంతో పరారయ్యాడు. బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించడంతో ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పి కోలు కుంటూ ఉంది. బాధితురాలు దాడి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆడపిల్లల్ని చదివిద్దాం

# ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దాం

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**






**అన్నమయ్య సూర్య వాస్తవం:** ఆడపిల్లల్ని చదివిద్దాం, భావితరాల ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ మరియు విద్యా శాఖల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మహిళా సాధికారతను సాధించాలంటే అమ్మాయిలందరికీ చదువుకునే అవకాశం కల్పించాలని, సమాజంలో అమ్మాయిలు చదువుకుంటే భవిష్యత్తులో సమాజాలను పురోగతివైపు నడిపించడంలో వారే కీలక పాత్ర పోషిస్తారన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రతి అమ్మాయి చదువుకునే విధంగా అధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఆడపిల్లల పాత్రను గుర్తించేందుకు మరియు ఆడపిల్లలను రక్షించేందుకు ప్రధానమంత్రి మోడీ "బేటి బచావో బేటి పడావో" అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహాలను రూపుమాపేందుకు అధికారులు అన్ని విధాల కృషి చేస్తున్నారన్నారు. బాల్య వివాహాలు అరికట్టే ప్రక్రియలో అధికారులకు ఎవరైనా భంగం కలిగిస్తే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సంరక్షణ కార్యదర్శులు కలిసికట్టుగా పనిచేసి అన్నమయ్య జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చి దిద్దాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.... జిల్లాలో లింగ నిర్ధారణ పరిక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ (నివారణ) చట్టం 1994 ను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో ప్రతి 1000 మంది అబ్బాయలకు 943 మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారని, ఈ నిష్పత్తిని సమం చేసేందుకు "బేటి బచావో - బేటి పడావో" కార్యక్రమాలను గ్రామ స్థాయిలో చేపట్టి లింగ నిష్పత్తిని పెంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి రమాదేవి మాట్లాడుతూ... అంతర్జాతీయ బాలిక దినోత్సవం లో భాగంగా కిషోర బాలికలను అంగన్వాడి కేంద్ర పరిధిలో గుర్తించి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు బాల్య వివాహాల పట్ల, బాలిక విద్య యొక్క ప్రముఖ్యతను తెలియచేయాలని సిబ్బందిని కోరారు. అనంతరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాల్యవివాహాలు నిలుపుదల చేయుటలో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ మొమెంటోలను అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి సూర్య వాస్తవం:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ అని మంత్రి జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజిస్తారని పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కుంటారన్నారు. ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరికి ధనం, ధ్యానం, విజయం, ఆరోగ్యం, విద్య, సౌభాగ్యం, ఆయు రారోగ్యాలను కలుగజేయాలని అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని శుక్రవారం ఒక ప్రకటనలో మంత్రివర్యులు తెలిపారు.

## ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టలేని ఆర్టీఏ అధికారులు



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఆర్టిఏ అధికారులు ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టలేని స్థితిలో వున్నారని సిపిఎం పార్టీ కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు బస్సులు హైదరాబాదు బెంగళూరు విజయవాడ నుంచి ప్రొద్దుటూరు కి ఒక్కొక్క వ్యక్తి నుంచి 1500 వందలు మొదలుకొని 3000 రూపాయలు మరి ఆన్లైన్లో వసూలు చేస్తా ఉన్నారని, పండుగల సందర్భంగా పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని, ఏ ఒక్క బస్సు కూడా అధికారులు ఆపి ప్యాసింజర్లను ఎంత పే చేశారని అడిగిన పాపాన పోలేదని వివరించారు. ప్రజలు కడుతున్న పన్నులతో లక్షల జీతాలు తీసుకుంటూ ప్రజల కోసం పనిచేయకపోవడం బాధాకరమని అన్నారు కానీ అధికారులు మామూలు బస్సు ఓనర్ నుంచి తీసుకుంటూ అంటే మూడు నెలలకు ఒకసారి మామూలు తీసుకొని ప్రైవేటు బస్సులను గాలికి వదిలేశారన్నారు. పైగా ఈ చార్జీలు చాలావు అన్నట్లుగా లగేజీలు నింపి గూడ్స్ వెహికల్ మాదిరిగా నడుపుతున్న ప్రైవేటు బస్సులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మౌనంగా ఉన్నారన్నారు. ఈ లగేజీల వలన బస్సు ఏదైనా ప్రమాదానికి గురి అవుతే ప్యాసింజర్ల పరిస్థితి ఏమిటని హెచ్చరించారు ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య శివ పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణకు ఆహ్వానం



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా మహర్షి వాల్మీకి విగ్రహాన్ని కూడా వాల్మీకులు ఆవిష్కరించనున్నారు. ఈనెల 17వ తేదీన జరిగే ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గం నుంచి వాల్మీకులందరూ తరలి రావాలని కోరుతూ వాల్మీకి పులివెందుల సంఘం నాయకులు ఆహ్వాన పత్రాలను వాల్మీకి వంశీయులకు అందజేస్తున్నారు. ప్రతి కుటుంబం నుంచి కాయ కర్పూరాలతో పాటు బోనం వండుకొని స్వయంగా మహిళలు వాల్మీకి విగ్రహం వద్దకు తీసుకురావాలని నిర్వాహకులనీ కోరుచున్నారు. అత్యంత వైభవంగా నిర్వహించబోయే వాల్మీకి విగ్రహా విష్కరణకు నియోజకవర్గంలోని ప్రతి వాల్మీకి రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అమ్మకపల్లె బాలుడు, దాసరి చంద్రమౌళి, రామాంజనేయులు, కుమార్,అంబకపల్లి శ్రీకాంత్. కసం నాగముని, పాల్గొన్నారు.

## వధూవరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలి

**- ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి. విజయ భాస్కర్ రెడ్డి**



**వీరబల్లి సూర్య వాస్తవం:** వధూవరులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాద రెడ్డి మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం గుర్రప్ప గారి పల్లె గ్రామం సిటీకే తొగటపల్లికి చెందిన భూమారపు నాగయ్య కుమార్తె వరలక్ష్మి లక్కిరెడ్డిపల్లె గ్రామం కు చెందిన శివకుమార్ తో లక్కిరెడ్డి పల్లె, పి జి ఆర్ కళ్యాణ మండపంలో జరుగుతున్న వివాహానికి ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. అనంతరం వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణి రాజు, చైర్మన్ వెంకట్రామ్ రాజు, మల్లు రామ్మోహన్ రెడ్డి, గుర్రప్ప గారి పల్లె ఉపసర్పంచ్ నాగయ్య, నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాయత్రీదేవి అలంకరణలో గంగా భవానీ అమ్మవారు



**సిద్దవటం సూర్యవాస్తవం:** మండలంలోని బంగారుపేట గ్రామ శివారులో వెలసిన శ్రీ గంగా భవానీ అమ్మవారు దసరా నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాడా సుబ్బరాయుడు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి గణపతి పూజ. సహస్త్రనామము, లలితా సహస్రనామములు, దేవీ ఖడ్గమాల, అష్టోత్తరం, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## అటవీ చట్టాలపై ప్రజలకు అవగాహన

**- సిద్ధవటం రేంజర్ కళావతి**



**సిద్దవటం సూర్యవాస్తవం:** సిద్ధవటం మండలంలోని ఎస్. రాజంపేట, వంతటిపల్లి, జ్యోతి గ్రామాలలోని ప్రజలకు శుక్రవారం అటవీ చట్టాలపై అవగాహన కల్పించినట్లు రేంజర్ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వన్యప్రాణుల వేట, ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అటవీ శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు. క్రొత్త వ్యక్తులు, వాహనాలు ఎవరైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీటు పెంచల్ రెడ్డి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## తలనీలాల వేలం

**సిద్దవటం సూర్యవాస్తవం:** మండలంలోని వంతాటిపల్లి గ్రామ పంచాయతీ లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం సంబంధించిన 2024 సంవత్సరం కార్తీక మాసంలో భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 15వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయలు, డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలిన షరతులు వేలంపాటలో తెలియజేస్తామని తెలిపారు.

## విద్యార్థికి అభినందనలు

**- అగ్రిసెట్‌లో పంగా రామ వెంకట సుభాష్ రాష్ట్రంలో ప్రథమ ర్యాంక్**



**దువ్వూరు, సూర్య వాస్తవం:** అగ్రిసెట్ ప్రవేశ పరీక్ష ఫలతాలలో దువ్వూరు మండలం ఏకోపల్లె గ్రామానికి చెందిన శ్రీ వేంకటేశ్వర సీడ్స్, పెస్టిసైడ్స్ ఏజెన్సీ కి చెందిన పంగా సుబ్బారాయుడు కుమారుడు పంగా రామ వెంకట సుభాష్ స్టేట్‌లో ప్రథమ స్థానంలో రావడం జరిగింది. గుంటూరులోని ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం 2024 – 25 సంవత్సరంలో వ్యవసాయ బీఎస్సీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన అగ్రిసెట్ పరీక్షల్లో 93 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో పంగా సుబ్బరాయుడు కుమారుడు రామ వెంకట సుభాష్ 120 మార్కులు గాను 115 మార్కులు సాధించి ప్రథమ ర్యాంక్ సాధించారని పంగా సుబ్బరాయుడు తెలిపారు. వ్యవసాయ డిప్లమో కోర్సులో పంగా రామ వెంకట సుభాష్ ప్రథమ ర్యాంక్ సాధించడం పట్ల మండలంలోని పలువురు మేధావులు రాజకీయ నాయకులు ఏకోపల్లె, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అంబరాన్నంటిన దసరా సంబరాలు




**లేపాక్షి సూర్య వాస్తవం:** లేపాక్షి లో ఆకట్టుకున్న బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గ పాపనాశశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రులు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా సాయంత్రం వేళలో ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి, దసరా ఉత్సవాలు సాయంత్రం వేళలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించడానికి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ టి ఎన్ చేతన్ విచ్చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు, చిన్నారులు దుర్గామాత అవతారంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కనువిప్పు చేసే విధంగా నిర్వహించిన నృత్యాలు అలరింప చేశాయి, భరతనాట్యం, జానపద నృత్యాలు, ప్రత్యేకంగా దుర్గాదేవి నృత్యాలు సబికులను రంజింపజేశాయి, చిన్నారులు దుర్గా దేవి వేషధారణలో మహిషా మర్దని నృత్య ఘట్టం పలువురిని ఆకట్టుకున్నాయి, చిన్నారులు నిర్వహించిన నృత్యాలకు జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, మండల టిడిపి కన్వీనర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు ఆర్' సూర్య ప్రకాష్, దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా కొడితే షోకాజ్ నోటీసులు

### - వైద్యులు, సిబ్బందికి మంత్రి సత్యకుమార్ హెచ్చరిక




**అనంతపురం వైద్యం, సూర్య వాస్తవం:** విధులకు గైర్హాజరయ్యే వైద్యులు, సిబ్బందికి వెంటనే సంజాయిషీ నోటీసులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ఒక రోజు జీతాన్ని కోతపెట్టి ఇతర క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రిలో పని చేసే వారు సకాలంలో విధులకు రాకపోయినా, ముందుగానే వెళ్లిపోయినా ఆ ప్రభావం వైద్య సేవలపై ఉంటుందన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, సూర్య వాస్తవం:** పామిడి నాలుగో వార్డు అంబేద్కర్ కాలనీ నందు దసరా పండుగ సమయంలో బోరు చెడిపోయిన విషయం తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ దసరా పండుగ ఉన్నందున కాలనీవాసులు ఇబ్బంది పడకుండా పామిడి ఈవో కీ చెప్పి కొత్త మోటార్ అమర్చి నీరు సరఫరా చేయడం కాలనీకి జరిగింది అంబేద్కర్ కాలనీవాసులు గుమ్మనూరు ఈశ్వర్ కు పామిడి ఈవో కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న గుమ్మనూరు ఈశ్వర్, ఆర్ ఆర్ రమేష్



**పామిడి సూర్యవాస్తవం:** పామిడి పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త తనయుడు నిజాముద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరు హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని చలించిపోయిన గుమ్మనూరు జయరాం తనయుడు, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తన వంతు సాయంగా 25000 ప్రకటించారు. గుమ్మనూరు ఈశ్వర్ బాటలోనే టీడీపీ నాయకుడు ఆర్ ఆర్ రమేష్ కూడా 25000 ప్రకటించి నిజాముద్దీన్ కి అండగా నిలిచారు. గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ తాము గుంతకల్లు నియోజకవర్గం కి వచ్చిన 45రోజుల్లోనే తమను నమ్మి గెలిపించిన కార్యకర్తలకు కచ్చితంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు..

## నారాయణి దేవి అలంకరణలో వాసవి కన్య కాపరమేశ్వరి



**పామిడి, సూర్యవాస్తవం:** పామిడి మండలం పలు గ్రామాల ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్బంగా వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మ వారిని నారాయణి అలంకరణ తో, గజరాంపల్లి సుంకులమ్మ మహిషసుర మర్ధని గా ప్రసన్న పార్వతి అమ్మ వారిని రాజరాజేశ్వరి గా అలంకరణ చేసి పూజలు చేశారు. కుంకుమ అర్చన, సాంస్కృతిక కార్యక్రమం, అన్నసమారాధన చేశారు.

## అసమానతలు రూపు మాపితేనే
# బాలికలకు బంగారు భవిత

### - ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి



**అనంతపురం సూర్య వాస్తవం:** అమ్మాయిల, అబ్బాయిల పెంపకం విషయంలో ఇంటి నుంచే వివక్ష చూపడం తరతరాలుగా వస్తోందని, ఈ అసమానతలు రూపుమాపినప్పుడే అమ్మాయిలకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బళ్లారి నున్న శ్రీదేవి అన్నారు. అనంతపురంలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సమాజంలో అమ్మాయిల విషయంలో అడుగడుగునా అసమానతలు వెంటాడుతున్నాయని, వీటిని ఎక్కడికక్కడ రూపుమాపితే సమాజం మరింత పురోగతిలో పయనించగలదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వాతావరణం, సంఘర్షణ, పేదరికం, మానవ హక్కులు, లింగ వివక్ష, లైంగిక దాడులు వంటి అనేక అంశాలు అమ్మాయిల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అధిగమించి అమ్మాయిల రక్షణకు, లింగ సమానత్వానికి ప్రభుత్వాలు అనేక చట్టాలు, పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అయితే వీటిపై సరైన అవగాహన లేకపోవడంతో అనుకున్న లక్ష్యం సాధ్యం కావడం లేదన్నారు. ఎక్కడైతే స్పందన, చైతన్యం ఉంటుందో అప్పుడే ఇటువంటి వాటికి ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఇంటి నుంచే వివక్ష అనేది లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో అమ్మాయిలు రాణిస్తున్నారని, అటువంటి వారి జీవితాలను వివరించి అందరిలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రతి పౌరుడు బాలికల భవిష్యత్ విజన్ పై దృష్టి పెట్టాలని కోరారు. అమ్మాయిల హక్కులు, పోషణ, ఆరోగ్యం, విద్య, నేరాల విషయంలో కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పిల్లల పెంపకం విషయంలో చిన్నప్పటి నుంచే పిల్లలకు నైతిక విలువలు నేర్పిస్తే నేరాలు పూర్తిగా తగ్గిపోతాయని, ముఖ్యంగా అమ్మాయిలపై లైంగిక దాడులు తగ్గే అవకాశాలు ఉంటాయని పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. అనంతరం బాలసదన్ సహా జిల్లాలోని వివిధ కస్తూర్బా స్కూళ్లలో చదువుతున్న అనాథ అమ్మాయిలకు కథలు, డ్రాయింగ్ పుస్తకాలు, క్రేయాన్స్ పంపిణీ చేశారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. చివరగా బిందు అనే చిన్నారి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టారు. పిల్లల హక్కుల ప్రమాణాలపై ప్రతిజ్ఞ చేయించారు. డీసీపీఓ మంజునాథ, సీడీపీఓలు, ఐసీడీఎస్ అనుబంధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపు రోజున
# పటిష్ట బందోబస్తు



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం:** మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ రోజున పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 16 వ తేదీ నుండీ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలు కానున్న నేపథ్యంలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. ఈనెల 14 వ తేదీన లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరుగనుంది. ఈ ప్రక్రియ స్థానిక జెఎన్టీయులోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరుగునున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు, పార్కింగ్ ప్రదేశాలు, తదితరాలను ఎక్సైజ్ మరియు స్థానిక పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ గారు ఈరోజు పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లపై ఎక్సైజ్ %డ% స్థానిక పోలీసు అధికారులతో సమీక్ష చేశారు. లాటరీ ప్రక్రియ సజావుగా జరిగేలా సూచనలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాంమోహన్ రెడ్డి, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఒన్ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్, తదితరులు వెంట వెళ్లారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి అభిషేకాలు



**లేపాక్షి సూర్య వాస్తవం:** లేపాక్షి ఆలయంలో నిర్వహిస్తన్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 వ రోజు శుక్రవారం మహర్నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రమానందం ఆధ్వర్యంలో ఆశేష భక్త జన సందోహం నడుమ వేదమంత్రాలతో శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ దుర్గాదేవి మూల విరాట్ అమ్మవారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9 వ రోజు శుక్రవారం శ్రీ దుర్గాదేవి అమ్మ వారిని మహిషి మర్దని అవతారంలో అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ సౌజన్యంతో10 రోజులపాటు భక్తాదులకు అన్నదానం, తాగునీటి సౌకర్యం కల్పించారు, ఇదే విధంగా లేపాక్షి, చిలమత్తూర్, హిందూపురం, రూరల్ మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (పాత్రికేయులు) మిత్రులకు , ఆలయ సిబ్బందికి నూతన వస్త్రాలు, స్వీట్లుఅందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ విలేకరులతో మాట్లాడుతూ ఎంతోచారిత్రక గల లేపాక్షి ఆలయానికి తాను చైర్మన్‌గా ఉండడంపూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆధ్యాత్మిక చింతన తో పాటు ప్రధానంగా సామాజిక సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దేవుని కరుణా కటాక్షంతో తన సంపాదనలో కొంతవరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక సేవ కార్యక్రమాలకు ఖర్చుచేయడం జరుగు తుందన్నారు. లేపాక్షి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ భారతదేశంలోనే చిత్ర శిల్పాలకు పుట్టినిల్లుగా ఉన్న లేపాక్షి ఆలయ చరిత్ర ఎంతో ఘనమైందన్నారు. ఎమ్మెల్యే నందమూరి, బాలకృష్ణ సారథ్యంలో లేపాక్షి ఆలయ అభివృద్ధి ఎంతగానో జరిగిందన్నారు. జరగబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కృషి చేయడం జరుగుతుందన్నారు.

## శ్రీ లక్ష్మీదేవిని దర్శించుకున్న
# గుమ్మనూరు నారాయణ దంపతులు



**గుత్తి రూరల్, సూర్య వాస్తవం:** గుత్తి మండల పరధి లోని తొండపాడు గ్రామంలో కొండమీద కొలువైన శ్రీ లక్ష్మమ్మ అమ్మవారిని గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్ముమనూరు నారాయణ సతీమణి గుమ్మనూరు కమలమ్మ మరియు కుటుంబ సమేతంగా వెళ్లి శ్రీ లక్ష్మమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు, సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గుమ్మనూరు నారాయణ కుటుంబ సమేతంగా అమ్మవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ప్రజలందరికీ అదేవిధంగా గుత్తి మండలం కుటుంబ సభ్యులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

## శ్రీ చక్రశ్రీనివాస్ స్వామి తిక్కయ్యస్వామిలను దర్శించుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు



**నార్పల, సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పల లోని శ్రీ చక్ర శ్రీనివాసుని, తిక్కస్వామి ఆలయాలను శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ చక్ర శ్రీనివాస స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని మలయప్ప స్వామి రథం లాగారు. నార్పలకు విచ్చేసిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట రామిరెడ్డినీ వైసీపీ నాయకులు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజలందరూ అతివృష్టి అనావృష్టి నుండి సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరరావు జెడ్పీటీసి నాగరత్నమ్మ, ఉప సర్పంచ్ శ్రీరాములు వైసీపీ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, బొందలవాడ రంగయ్య నాయుడు, జయరామిరెడ్డి ,నడిమి దొడ్డి మునిరెడ్డి, తుంపెర పక్కిరెడ్డి, ముచ్చుకుంటపల్లి వెంకట నారాయణరెడ్డి, మంగపట్నం వెంకట శివా రెడ్డి,శివశంకర్‌రెడ్డి,గంగనపల్లిరమణ,గొల్లసుధాకర్, శివారెడ్డి,తీక్కయ్య ఆశ్రమ నిర్వాహాకులు గవ్వల సుబ్బయ్య పాల్గొన్నారు.

## సందడిగా జరిపే పండగే దసరా



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం:** హిందువులు పది రోజుల పాటు సందడిగా సరదాగా జరుపుకునే పండగ దసరా. అమ్మవారు పది రోజులలో వివిధ రూపాలలో భక్తులకు జీవితంలో ఎలా ఉండాలి అని చెప్పేటువంటిది దసరా అని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ అన్నారు. అన్ని పండగలు సమానంగా కులమతాలు భేదం లేకుండా జరుపుకునేటువంటిదే భారతదేశం సంస్కృతి అని తెలిపారు. విజయదశమి విజయాలను చేకూర్చే విధంగా ప్రతి హిందువు విజయపతంలో నడవాలని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ కార్మికులకు దుస్తుల వితరణ



**నార్పల సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పలలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి నాయకులు ఆకుల విజయ కుమార్ బాబు మేజర్ గ్రామపంచాయితీ కార్మికులకు సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకొని వారికి దుస్తులను వితరణ చేశారు. నిత్యం గ్రామం పరిశుభ్రంగా ఉంచడంలో వారు చేసే సేవలు అమోగమన్నరు. అందుకే ఈ శరన్నవరాత్రి సందర్భంగా తమవంతుగా నూతన వస్త్రలను వితరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**పత్తికొండ సూర్య వాస్తవం:** పత్తికొండలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు జరుగు తున్నాయి. పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లోని ఏర్పాటుచేసిన అమ్మవారు రోజుకు ఒక అవతారంతో అమ్మవారు దర్శనమిస్తారు. శుక్రవారం నాడు న మహిషాసుర మర్దిని అలం కారంలో దర్శనమిచ్చరు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధల తో దుర్గామాతను పూజించి దశమి రోజు దసరా పండుగను జరుపుకొంటారు. ప్రతిరోజూ వివిధ రకాలైన నైవేద్యాలను అమ్మవారికి స మర్పించి పూజిస్తారు. నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిదిరోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు అమ్మవారు

## అన్నదానం

**పత్తికొండ సూర్య వాస్తవం:** పత్తికొండలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు జరుగు తున్నాయి. పట్టణంలోని స్థానిక కుమ్మరి వీధి 19వ వార్డ్ లోనీ మహంకాళి యూత్ ఏర్పాటుచేసిన అమ్మవారు రోజుకు ఒక అవతారంతో అమ్మవారు దర్శనమిస్తారు. తోమిదవ రోజు శుక్రవారం నాడు న గాయత్రీ దేవి గ అలంకారంలో దర్శనమిచ్చరు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధల తో దుర్గామాతను పూజించి దశమి రోజు ద సరా పండుగను జరుపుకొంటారు. ప్రతిరోజూ వివిధ రకాలైన నైవేద్యాలను అమ్మవారికి స మర్పించి పూజిస్తారు. నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిదిరోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలను దసరా పం దుగ రోజు చెరువుల్లో నిమజ్జనం చేసి ఆనందోత్సవాలతో పండుగను జరుపుకొంటారు.

## అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం అమానుషం



**పత్తికొండ సూర్యవాస్తవం:** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నవరాత్రులలో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహంను ధ్వంసం చేయడం అమానుషం అని వెంటనే ఈ దుశ్చర్యకు పాల్పడిన దోషులను అరెస్టు చేసి శిక్షించాలని శుక్రవారం పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో పత్తికొండ బిజెపి కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అర్ధరాత్రి అమ్మవారి చేతిని విరగ్గొట్టిన దుండగుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడుతూ భక్తుల మనోభావాలు పూర్తిగా దెబ్బతీసే విధంగా దుండగులు ప్రవర్తించిన తీరుపై ఆయన మండిపడ్డారు. అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం బాధాకరమని ఆయన తెలిపారు. నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని గత అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారన్నారు. అమ్మ వారి విగ్రహం ధ్వంసం పై హిందువులు, హిందూ సంఘాలు, సంఘాల నేతలు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారున్నారు. అయితే ఈ ఘటనపై అక్కడి పోలీసులు హుటాహుటిన స్పందించి కేసు నమోదు చేశారన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోకి ప్రవేశించిన దుండగులు తొలుత అక్కడ విద్యుత్ సరఫరాను ఆపేసి ఆ తర్వాత సీసీ కెమెరాలను పగులగొట్టారన్నారు. అనంతరం అమ్మవారి చేతిని విరగ్గొట్టి, అక్కడున్న పూజ సామగ్రిని చెల్లాచెదురుగా విసిరేసినట్లు భక్తులు పోలీసులకు వివరించారన్నారు. అమ్మవారి చుట్టూ ఉన్న బ్యారికేడ్లను సైతం తొలగించాలన్నారు. ఈ ఘటనపై హిందువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఈ సంఘటనపై పోలీస్ అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. మరో చోటా ఈ సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలలోని యావత్ హిందూ సమాజం ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని, దుండగులతో యావత్ ఇందు సమాజానికి క్షమాపణలు చెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



రాయచోటి, సూర్య వాస్తవం: దుర్గామాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం వారు విడుదల చేసిన వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజించి పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండుగనుఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరికి ధనం, ధ్యానం, ధైర్యం, అభయం, విజయం, ఆరోగ్యం, విద్య, సంతానం, సౌభాగ్యంతోపాటు ఆయురారోగ్యాలను కలుగజేయాలని అన్ని రంగాలలో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.

## కె ఈ కుటుంబాన్నిను కలసిన రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్



**డోన్ సూర్య వాస్తవం:** శుక్రవారం రోజు హైదరాబాద్ లో మాజీ ఉపముఖ్యమంత్రివర్యులు కె ఈ కృష్ణమూర్తి మరియు కేఈ ప్రతాప్ ని స్వగృహం నందు వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అదేవిధంగా అలంకొండ నబి ,మర్రి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లికార్జున రెడ్డి కలిశారు.

## రిటైర్డ్ ఏఎస్పీ భాస్కర్ రెడ్డిని కలిసిన మన్నే సుబ్బారెడ్డి



**డోన్ సూర్య వాస్తవం:** శుక్రవారం రోజున రిటైర్డ్ ఏఎస్ పి భాస్కర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అదేవిధంగా టిడిపి నాయకులు ఆలంకొండ నభి , డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి అందరూ మర్యాదపూర్వకంగా కలిశారు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# హామీలను నేరవేర్చలేని కూటమి ప్రభుత్వం



**వేముల సూర్య వాస్తవం:** ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చక పోవడం దారుణమని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్ ధృవకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేముల గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల కలిసి కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై పులివెందుల ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో నిలిచి పోయిన అభివృద్ధి పనులను కూడ వేగవంతం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పులివెందుల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగే విధంగా టిడిపి నేతలు కూడ దృష్టి పెట్టాలి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గత పూర్వ వైభవం వచ్చేందుకు కాంగ్రెస్ నేతలు అందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ప్రజలకు తెలియ జేసి వారిని చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని చెప్పారు.

# వాల్మీకి మహర్షి జయంతిని వాడవాడలా నిర్వహించాలి




**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి మహాసేన నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు వాల్మీకి మహాసేన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, నల్లబోతుల సుదర్శన బాబు లు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు ఈ నెల 17వ తేదిన ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వాల్మీకి విగ్రహాలకు పాలాభిషేకం, పూలాభిషేకం చేసి, స్థానిక ప్రభుత్వాస్పత్రి లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణి చేస్తామన్నారు. అలాగే చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ నందు అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని, ప్రాంతీయ వ్యత్యాసం తొలగించి వాల్మీకులందరినీ ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లోనూ ప్రతి ఏటా వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని, జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే సీట్లు, నామినేటెడ్ పదవులతో పాటు వాల్మీకుల న్యాయమైన కోర్కెలు తీర్చాలన్నారు. వాల్మీకుల వృద్ధాప్య ఆశ్రమానికి స్థలం కేటాయించాలని కోరారు. వాల్మీకి విగ్రహాలు లేని గ్రామస్తులు తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహాసేన రాష్ట్ర నాయకులు వై.విజయకుమార్, జిల్లా నాయకులు ముత్తరాసి రవి, మునస్వామి, మదనపల్లి నియోజకవర్గ నాయకులు శ్రీనివాసులు, బొగ్గిటి చంద్ర, బంగారు శంకరలు పాల్గొన్నారు.

## ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరసింహానంద్‌ను కఠినంగా శిక్షించాలి



**రాయచోటి, సూర్య వాస్తవం:** ఇస్లాం ను, మహమ్మద్ ప్రవర్తను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసే మూరు?లను, వారి వెనకాల కథ నడిపే బద్మాష్ గాళ్ళకు ఈ భారత దేశం నుండి తరిమికొట్టే ఏదో ఒక రోజు వస్తుందని 'జమియత్ ఉలమా-ఎ-హింద్' రాష్ట్ర వర్కింగ్ కమిటీసభ్యులు ఇందాదుల్లాఖాస్మి అన్నారు. మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యతి నరసింహానంద్ కు కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని పలువురు ముస్లిం మైనార్టీలు, మత పెద్దలు 'జమియత్ ఉలమా-ఎ-హింద్' ఆధ్వర్యం లో శుక్రవారం శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ (ఠాణా)ఎం.బి. చౌక్ సర్కిల్ నుంచి బంగాళా మీదుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మూర? శిఖామణి నరసింహానంద్ పై చర్యలు తీసుకోవాలని తాహశిల్దార్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతోమాట్లాడు తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 నుండి 28 వరకు ఉన్న మత స్వేచ్ఛ హరించే విధంగా భారత దేశంలోని కొంతమంది బద్మాష్ లు పని కట్టుకొని ఇస్లాం పై ఆచారాలను కించపరిచే విధంగా వ్యవహరించడం తగదన్నారు. ఏ మతం వారైనా, వేరే మతం పై కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే వారికి కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకు రావాలన్నారు. ఇస్లాం పై, మహమ్మద్ ప్రవక్త పై కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే, ముస్లింల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తే వాడు ఎంతటి వాడైనా ఇక సహించే ప్రసక్తే లేదన్నారు. ఈ ర్యాలీ లో బోనుమల ఖాదరవల్లి, ముఖ్తిఅక్బర్, రాహుల్ హమీద్, హాలీ,ఫజల్, అష్రఫ్, పాన్ మస్తాన్, అమీర్ జాన్, జాని లాల్ బాషా,గాజులు ఇమ్రాన్ తదితరులు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

# శిల్పారామంలో దసరా సంబరాలు ప్రారంభం




**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** స్థానిక శిల్పారామం లో దసరా సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బీజేపీ సాంస్కృతిక విభాగం కన్వీనర్ భాను ప్రకాష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గామాత పూజ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శిల్పారామం పులివెందుల ప్రాంత ప్రజలకు ఆటవిడుపు గా ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తోంది అని, శిల్పారామం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. దసరా సంబరాలు మొదటి రోజు మదనపల్లి కి చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ, సూర్య మాస్టర్ మరియు ఉషా జ్యోతి ఆధ్వర్యంలో జానపద మరియు శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులను అలరించింది. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో ప్రేక్షకులను అలరించారు. ఏవో సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతర వై. యస్. ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో దసరా సంబరాలు ప్రారంభం స్థానిక .వై.యస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో దసరా సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి.





## ధనలక్ష్మి దేవి అలంకారంలో అంకాలమ్మ తల్లి



**పులివెందుల సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలో ని అంకాలమ్మ తల్లి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు దసరా ఉత్సవాలు సందర్భంగా భక్తుల ధనలక్ష్మి దేవి అలంకారంలోని అమ్మవారిని దర్శనం చేసుకొని కాయ కర్పూరాల సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఈవో వెంకటరమణ దేవస్థానం ప్రధాన అర్చకుడు రోడ్ల సురేష్ బాబు దేవస్థానం చైర్మన్ ప్రసాదు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## శ్రీ గజలక్ష్మిదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**దువ్వూరు, సూర్య వాస్తవం :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీవాసవీ కాపరమేశ్వరి దేవ స్థానంలో అమ్మవారు శ్రీ గజలక్ష్మి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అలంకారాలను చూసి తరించారు. సాయంత్రం అలాగే అమ్మవారికి సహస్రదీపాలంకరణ సేవలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్టు ఆర్యవైశ్య కమిటీ చైర్మన్ అరవేటి సుబ్బారావు ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ మూర్తి తెలిపారు.

## గజలక్ష్మి అలంకారంలో అమ్మవారు



**పులివెందుల సూర్య వాస్తవం:** ప్రతినిధి పట్టణంలో వెలసిన అమ్మవారి శాలలో శుక్రవారం గజలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కార్యదర్శి పట్టాభి రామయ్య,వాసవి క్లబ్ అధ్యక్షుడు సగల మహేంద్ర ఆవోప అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్ మిట్ట కరుణాకర్ మిట్ట శ్రీహరి మేడ హరి కాంబోజి గంగాధర మిట్ట రామ్మోహన్ రావు మేడ సాయిబాబా టీచర్ మేడ హరిచంద్ర ప్రసాద్ సుబ్రహ్మణ్యం సార్ పెనుజూరు నాగభూషణం వాసవి క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నాగభూషణం మేడా రమణయ్య వాసవి కాలనీ వినోద్ సోము తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ మాతా అలంకరణ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** పట్టణంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం స్థానిక మెయిన్ బజార్ లోని అమ్మవారి శాలలో, రామేశ్వరం లోని రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో, శాస్త్రీ నగర్ లోని రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో శుక్రవారం గాయత్రీ దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయాలలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. సాయంకాలం అమ్మవారికి గాయత్రీ దేవి అలంకరణ నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాయత్రీ మాతా శరణు అంటూ వేడుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 7 మద్యం దుకాణాలకు 150 దరఖాస్తులు

**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గాలివీడు, లక్కిరెడ్డిపల్లె,రామాపురం మండలాలకు చెందిన ఏడు మద్యం దుకాణాలకు గాను 150 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ ఎస్సై అహమ్మద్ తెలిపారు. లక్కిరెడ్డిపల్లె షాప్ నెంబర్ 17 కు 24 దరఖాస్తులు,18 షాప్ కు 27 దరఖాస్తులు,రామాపురం మండలం లోని 22 వ షాప్ కు 18 దరఖాస్తులు, 23 వ షాప్ కి 20 దరఖాస్తులు, గాలివీడు మండలంలోని 19 వ షాప్ కు 22 దరఖాస్తులు,20 వ షాప్ కి 18 దరఖాస్తులు,21 వ షాప్ కి 21 దరఖాస్తులు వచ్చినట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 14న రాయచోటి లయా గార్డెన్స్ లో లక్కీ డిప్ పద్ధతి ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు.

## ఖోఖో సౌత్ జోన్‌కు ఎంపిక




**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన దువ్వూరు గ్రామానికి చెందిన షేక్ మక్తుమ్ సాబ్ అనే యువకుడు ఎంపికయ్యారు. నెల్లూరు జిల్లాలో జరిగిన ఖోఖో పోటీలలో జేఎన్టీయూ యూనివర్సిటీ తరపున ఆటలు ఆడి ఖోఖో సౌత్ జోన్ కు ఎంపికయ్యారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో జరగబోయే సౌత్ జోన్ ఖోఖో పోటీలలో పాల్గొంటారని జేఎన్టీయూ యూనివర్సిటీ అధ్యాపకులు తెలిపారు. యువకుడు సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంపిక కావడం పట్ల మండలంలోని పలువురు మేధావులు, బంధువులు అభినందించారు.

# ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు



గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో రూపొందిన ఎంటర్ టైనర్ 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పించారు. దసరా కానుకగా శు క్రవారం గ్రాండ్‌గా రిలీజైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో ఘన విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ, ''విశ్వం' మూవీని మేము ఏదైతే నమ్మామో ఈరోజు ప్రేక్షకులు మాకు అంత మంచి రెస్పాన్స్ ఇచ్చారు. కామెడీ, మదర్ ఎమోషన్, ఫాదర్ ఎమోషన్, యాక్షన్ సీక్వెన్స్.. ప్రతి ఎలిమెంట్‌ని చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఫ్యాన్స్ ఫోన్ చేసి అద్భుతం, చాలా బాగుందని చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంకా చూడని వాళ్ళు తప్పకుండ చూడండి. మీ అందరికీ కూడా చాలా బాగా నచ్చుతుంది. ఇది కంప్లీట్ ఫ్యామిలీ మూవీ. దసరా మూవీ. ఫ్యామిలీతో కలిసి చూడండి, తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు. 'నిన్న నైట్ లండన్‌లో షోస్ పడ్డాయి. ఆ టైం నుంచి నాకు వరుసగా కాల్స్, మెసేజెస్ వస్తున్నాయి. చూసిన ప్రేక్షకులు చాలా ఎగ్జైటింగ్‌గా ఫీలవుతున్నారు. ఈ రెస్పాన్స్ చాలా ఓవర్ వెల్మింగ్‌గా ఉంది. నా సినిమాల్లో ఎప్పుడూ జరగనిది ఈ సినిమాలో ఎమోషన్, సెంటిమెంట్‌ని ఎక్కువగా రిసీవ్ చేసుకోవడం నాకు చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ అన్ని చోట్ల నుంచి కాల్ చేసి కలెక్షన్స్ గురించి చెబుతుంటే, చాలా సంతోషంగా అనిపించింది' అని దర్శకుడు శ్రీనువైట్ల చెప్పారు. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ, 'ఈరోజు మా అందరికీ చాలా పెద్ద పండగలా ఉంది. సినిమాని ప్రేక్షకులు విపరీతంగా ఎంజాయ్ చేస్తున్నారు. శ్రీను వైట్ల కామెడీ అద్భుతంగా వర్క్ అవుట్ అయిందని చెప్తున్నారు. అలాగే హీరో పర్ఫార్మెన్స్‌కి చాలా అద్భుతమైన అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఎమోషన్‌కి చాలామంది కనెక్ట్ అవుతున్నారు. ఇంత మంచి సూపర్ హిట్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని తెలిపారు.

# నయా యాక్షన్ ఎంటర్‌టైనర్



హీరో నిఖిల్ నటిస్తున్న మరో వైవిధ్యమైన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. సుధీర్ వర్మ దర్శకత్వంలో నటిస్తోన్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో దసరా సందర్భంగా మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో రిషి అనే పాత్రలో నిఖిల్ కనిపించనున్నారని టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. తనకు, హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు మధ్య లవ్ ట్రాక్, వారి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది. అలాగే ఇద్దరి మధ్యలో తెలియని మరో సీక్రెట్ లవ్ స్టోరీ ఏదో ఉందనే క్యూరియాసిటీ కూడా కలుగుతోంది. అదే హీరోయిన్ దివ్యాంశ కౌశిక్. అసలు వీరి ముగ్గురు మధ్య లవ్‌ట్రాక్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే. అలాగే టీజర్‌లోని యాక్షన్ ఎలిమెంట్స్ ఆసక్తికరంగా ఆకట్టుకంటున్నాయి. గూజ్ బమ్స్ తెప్పించే ఛేజింగ్ సన్నివేశాలు, కథలోని కీలక మలుపులు ఇదొక యాక్షన్ ప్యాక్డ్ మూవీ అని రివీల్ చేస్తోంది. దీపావళి సందర్భంగా సినిమాను నవంబర్ 8న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, చక్కటి కామెడీ, రొమాన్స్ సహా అన్నీ అంశాలతో సినిమా రూపొందింది. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సినిమా మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుంది.

ఈసారి నిఖిల్, సుధీర్ వర్మ కాంబోలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ పక్కా అని తెలుస్తుంది. కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తుం డటం విశేషం. మరో నాయిక దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటిస్తోంది. హర్ష చెముడు ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్స్. బాపినీడు.బి సమర్పిస్తున్నారు. సింగర్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతాన్ని, సన్నీ ఎం.ఆర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు. రిచర్డ్ ప్రసాద్ సినిమాటో గ్రాఫర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

## రాజకీయాల్లోకి నటుడు షాయాజీ షిండే..

**హైదరాబాద్:** ప్రముఖ నటుడు షాయాజీ షిండే రాజకీయ అరంగేట్రం చేశారు. అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముంబయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సీపీ చీఫ్, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. మరికొన్ని నెలల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ ఎన్నికల్లో షిండే పోటీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు వినబడుతున్నాయి. అయితే, పార్టీలో ఆయనకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని అజిత్ పవార్ వెల్లడించారు. పార్టీ తరఫున స్టార్ క్యాంపెయినర్‌గా షిండే ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడుతూ.. తాను ఎన్నో సినిమాల్లో రాజకీయ నాయకుడిగా నటించానని గుర్తు చేసుకున్నారు. అజిత్ పవార్ నడవడిక తనను ఆకర్షించిందని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమం గురించి పవార్‌తో చర్చించిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. సమవర్థవంతంగా పని చేసేందుకే పార్టీలో చేరానన్నారు.





## సెమీస్‌కు చేరాలంటే గెలవాల్సిందే..

-13న ఆస్ట్రేలియా మహిళలతో కీలక పోరు

రాత్రి 7.30 గం. నుంచి



షార్జా: ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ఆరుసార్లు టైటిల్ నెగ్గిన ఆస్ట్రేలియా మహిళలతో ఆదివారం(13న) జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా తలపడనుంది.

ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా గ్రూప్-ఎ నుంచి సెమీస్‌కు చేరే ఛాన్స్ ఉంది. ఈ టోర్నీలో టీమిండియా ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి సెమీస్ అవకాశాలను క్లిష్టం చేసింది. న్యూజిలాండ్ చేతిలో 58పరుగుల తేడాతో ఓడిన హర్మన్‌ప్రీత్ సేన.. ఆ తర్వాత పాకిస్తాన్‌పై చచ్చీ చెడి గెలిచింది. దీంతో ఈ ప్రదర్శనతో టీమిండియా ముందుకెళ్లడం కష్టమనే దశలో శ్రీలంకపై ఘన విజయం ఊరటనిచ్చే అంశం. దీంతో ఈ గ్రూప్‌లో జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా పటిష్ట ఆస్ట్రేలియాను ఓడించాల్సిన పరిస్థితి ఎదురైంది. మరోవైపు ఆస్ట్రేలియా ఈ గ్రూప్‌లో ఆడిన మూడు మ్యాచుల్లోనూ గెలిచి సెమీస్‌కు మరింత చేరువైంది.

**సెమీస్ బెర్త్‌కు తీవ్ర పోటీ..**

గ్రూప్-ఎలో సెమీస్ బెర్త్‌కు తీవ్ర పోటీ నెలకొననుంది. ఈ గ్రూప్ నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లకు సెమీస్‌కు అవకాశాలు మెరుగ్గా ఉండగా..

టీమిండియాకు ఆ ఛాన్స్ లేకపోలేదు. హర్మన్‌ప్రీత్ సేన చివరి లీగ్‌లో ఆస్ట్రేలియాను చిత్తుచేస్తే.. ఈ మూడు జట్లకు ఆరు పాయింట్లు చొప్పున జమ కానున్నాయి. దీంతో రన్‌రేట్ మెరుగ్గా ఉన్న జట్టు సెమీస్‌కు చేరనుంది. శ్రీలంకపై గెలుపుతో టీమిండియా రన్‌రేట్‌ను పెంచుకొని సెమీస్ రేసులో నిలవడం ఊరటనిచ్చే అంశం.



## మహమ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ పోస్ట్ కేటాయింపు

హైదరాబాద్: టీమిండియా క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ పోస్ట్‌ను కేటాయించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ ఆయనకు డీఎస్పీ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీమిండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన అనంతరం సిరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది ఆగస్ట్ నెలలో జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 78లో 600 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టును కేటాయించారు.

## బౌలర్లు మెరిసినా..!

నవతెలంగాణ-హైదరాబాద్: పేసర్లు, స్పిన్నర్లు మెరిసినా గుజరాత్‌ను స్వల్ప స్కోరుకు కట్టడి చేయటంలో హైదరాబాద్ విఫలమైంది. సివి మిలింద్ (3/51), తనరు త్యాగరాజన్ (2/62), శరణు నిశాంత్ (2/46) మెరవటంతో గుజరాత్ తొలుత 98 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. లంచ్ విరామం లోపే సగం వికెట్లు పడగొట్టిన హైదరాబాద్.. తర్వాతి రెండు సెషన్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకుంది. మనన్ (174 నాటౌట్, 259 బంతుల్లో 24 ఫోర్లు, 2 సిక్సులు) అజేయ సెంచరీతో చెలరేగగా.. ఊర్విల్ పటేల్ (60, 94 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరి మెరుపులతో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 334/8 పరుగులు చేసింది. గుజరాత్‌ను స్వల్ప స్కోరుకు పరిమితం చేసే అవకాశం హైదరాబాద్ చేజార్చుకుంది.

## దసరా ధమాకా

**- ఉప్పల్‌లో భారత్, బంగ్లా టీ20 నేడు**
**- క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన సూర్యసేన**
**- రాత్రి 7 నుంచి జియో సినిమాలో..**

**హైదరాబాద్ :** పొట్టి ఫార్మాట్ ప్రపంచ చాంపియన్ భారత్‌కు బంగ్లాదేశ్ కనీస పోటీ ఇవ్వటం లేదు. ఐదు రోజుల ఆటలో ఓ మాదిరి మెరిసిన బంగ్లాదేశ్.. 20 ఓవర్ల ఆటలో పూర్తిగా తేలిపోయింది. గ్వాలియర్, న్యూఢిల్లీ టీ20ల్లో టీమ్ ఇండియా ఏకపక్ష విజయాలు నమోదు చేసింది. బంగ్లాదేశ్ బ్యాటింగ్ పూర్తిగా తేలిపోయింది. బౌలర్లు మాత్రం కొన్ని స్పెల్స్ నాణ్యమైన బౌలింగ్ చేశారు. బ్యాట్‌తో, బంతితో నిలకడగా దంచికొట్టిన భారత్.. నేడు హైదరాబాద్‌లోనూ అదే జోరు చూపించేందుకు సై అంటోంది. క్లీన్‌స్వీప్ విజయం కోసం టీమ్ ఇండియా.. మహ్మదుల్లా వీడ్కోలు విజయం కోసం బంగ్లాదేశ్ అమీతుమీ తేల్చుకోనుండటంతో నేడు మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది.

కుర్రాళ్లకు చాన్స్?: మూడు మ్యాచుల సిరీస్‌ను 2-0తో భారత్ ఇప్పటికే సొంతం చేసుకుంది. నామమాత్రపు మూడో మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ఆలోచన చేస్తోంది. రవి బిష్ణోరు, తిలక్ వర్మ, జితేశ్ శర్మ సహా హర్షిత్ రానాలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సొంత మైదానంలో జాతీయ జట్టు తరఫున తొలి అవకాశం కోసం తిలక్ వర్మ ఎదురుచూస్తుండగా.. నితీశ్ కుమార్ మరో మెగా ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. రెండో టీ20లో పవర్‌ప్లేలోనే భారత్ మూడు వికెట్లు కోల్పోయినా.. నితీశ్ కుమార్ రెడ్డి మెరుపులతో భారత్ భారీ స్కోరు సాధించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు ఉప్పల్ స్టేడియంలో ఆడారు. ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ధనాధన్ ఇన్నింగ్స్ బాకీ పడిన అభిషేక్ నేడు ఏం చేస్తాడో చూడాలి. సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్‌లు ఫామ్ కొనసాగిస్తే నేడు పరుగుల వరద లాంఛనమే. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్‌లు స్పిన్ బాధ్యతలు.. మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

**మహ్మదుల్లాకు ఇదే ఆఖరు**

బంగ్లాదేశ్ వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా నేడు ఉప్పల్ స్టేడియంలో కెరీర్ ఆఖరు టీ20 ఆడనున్నాడు. ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు ప్రకటించిన మహ్మదుల్లా.. ఆఖరు మ్యాచ్‌లో విజయం సాధించాలని అనుకుంటున్నాడు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )